ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
# ప్రజా కలం
Published From Nizamabad
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 26-08- 2026 | సంపుటి: 17, సంచిక: 144, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్
# నిర్మాణానికి వడివడిగా అడుగులు
### 15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తి

అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోఈ నెల 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీ డ్రా

మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం

సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 25 (ప్రజాకలం) : హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్య మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ

తరువాయి 2వ పేజీలో...

## మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు భూసేకరణను
# వేగవంతం చేయాలి

- భూసేకరణ, ల్యాండ్ పూలింగ్‌కు స్పష్టమైన విధానం రూపొందించాలి : సీఎం రేవంత్
- ఫేజ్-2 పనులకు త్వరలో టెండర్లు పిలవాలని ఉన్నతాధికారులకు సూచన
- ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, అసైన్డ్ భూముల సేకరణలో న్యాయపరమైన చిక్కులు లేకుండా చర్యలు
- టీడీఆర్‌లు, తక్కువ వడ్డీ రుణాలపై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని ఆదేశం



హైదరాబాద్, ఆగస్టు 25 (ప్రజాకలం) : ప్రతిష్టాత్మక మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భూసేకరణలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారంగా ల్యాండ్ పూలింగ్ విషయంలో స్పష్టమైన, సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని సూచించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి సమీక్షించారు. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టును దశలవారీగా వేగంగా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి, ఫేజ్-2 పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలిచి నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూసేకరణ ప్రక్రియలో ఎఫ్‌టీఎల్ పరిధి, బఫర్‌జోన్, అసైన్డ్ భూముల సేకరణకు సంబంధించి స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. భూసేకరణ సమయంలో న్యాయపరమైన వివాదాలు, చిక్కులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల ని, అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రయోజనాలు, ప్రభుత్వ నిబంధనలు, చట్టపరమైన అంశాల మధ్య సమన్వయం ఉండేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మూసీ రివర్‌ఫ్రంట్ పరిధిలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ప్రాజెక్టుల కోసం అతి తక్కువ వడ్డీకి రుణ సదుపాయాలు పొందే అవకాశాలను పరిశీలించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత అడ్డంకి కాకుండా ముందస్తు ఆర్థిక ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...

## అక్రమాల అడ్డుకట్టకే డిజిటల్
# స్మార్ట్ రేషన్ కార్డులు




- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం) ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, పటిష్టంగా తీర్చిదిద్దడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందించాలనే లక్ష్యంతో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉన్న నకిలీ, డూప్లికేట్ రేషన్ కార్డులను తొలగించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే చేరేలా స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## వెలుగుమట్లలో యుద్ధప్రాతిపదికన
# అభివృద్ధి పనులు

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యం
- విద్యుత్, త్రాగునీటి సదుపాయాల పనులు పూర్తి
- లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి
- వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అభివృద్ధి పనులను కలెక్టర్ తో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, ఆగస్టు 25( ప్రజా కలం న్యూస్ ) వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలతో కూడిన మోడల్ కాలనీగా అభివృద్ధి చేసి పేదలకు గౌరవప్రదమైన జీవన వాతావరణం కల్పిస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొత్తం కలియతిరిగి నిర్మాణాలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్దిదారులతో మంత్రి మాట్లాడుతూ, త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కాలనీలో ఇప్పటికే విద్యుత్ స్తంభాలతో పూర్తిస్థాయిలో వీధి దీపాల పనులు

తరువాయి 2వ పేజీలో...

## మెట్‌పల్లి సర్కారు దవాఖానలో
# కుక్కల స్వైరవిహారం
### - పట్టించుకోని అధికారులు



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం) స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, భద్రత ప్రశ్నార్థకంగా మారాయి. ఆసుపత్రి ప్రాంగణంలో వీధి కుక్కలు యథేచ్ఛగా సంచరిస్తూ రోగులను, వారి సహాయకులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. తాజాగా రోగులు తాగేందుకు ఏర్పాటు చేసిన కూల్ వాటర్ ట్యాంక్ సమీపంలోనే ఓ వీధి కుక్క దర్జాగా తిరుగుతున్న దృశ్యాన్ని ఓ రోగి బంధువు ఫోటో తీసి ఆవేదన వ్యక్తం చేశారు. రోగులు మంచినీటి కోసం వచ్చే చోటే జంతువులు సంచరిస్తుండటం వల్ల తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. ఆసుపత్రి సిబ్బంది, సంబంధిత అధికారులు రోజూ ఇక్కడే తిరుగుతున్నా కుక్కల బెడదను నివారించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో వీధి కుక్కల బెడదను అరికట్టాలని, తాగునీటి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని రోగుల బంధువులు, స్థానికులు కోరుతున్నారు.



ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు
# పూర్తి చేయడమే లక్ష్యం
### స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 25 (ప్రజాకలం): దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి అధ్యక్షతన మంగళవారం నాడు జలసోద లో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సమీక్షలో

తరువాయి 2వ పేజీలో...

## మెట్‌పల్లి డివిజన్‌లో
# జోరుగా పేకాట!
### ఇళ్ల మధ్యనే స్థావరాలు..!!

నగలు తాకట్టు పెట్టి మరీ ఆటలు..?

పేకాట మత్తులో చిత్తవుతున్న కుటుంబాలు..

సీసీఎస్ పోలీసులు ప్రత్యేక నిఘా పెంచాలంటున్న ప్రజలు

మెట్‌పల్లి: ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజా కలం) పేకాట జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల మధ్యనే పేకాట స్థావరాలు ఏర్పాటు చేసి రహస్యంగా జూదంనిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేకాట నిర్వాహకులు ప్రత్యేకంగా గదులు, ఇళ్లు,ఫామ్‌హౌస్‌లను అడ్డాగా మార్చు కుని ఆటలు కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

తరువాయి 2వ పేజీలో...





## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని
# కష్టపడి చదవాలి

- ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి
- బి.సి అభివృద్ధి, సంక్షేమ సలహాదారు వి. హనుమంతరావు



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 25:ఎదిరలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాలలో వన మహోత్సవం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎదిరలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బి .సి బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను బి . సి అభివృద్ధి, సంక్షేమ సలహాదారు వి. హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో సమావేశమైన సలహాదారు, గురుకుల పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, విద్య, భోజనం తదితర సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన,

తరువాయి 2వ పేజీలో...

## మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు భూసేకరణను

# వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

అదేవిధంగా, భూసేకరణ, అభివృద్ధి పనులకు సంబంధించి జారీ చేయాల్సిన టీడీఆర్‌ల అంశాన్ని ప్రతి వారం సమీక్షించాలని సీఎం స్పష్టం చేశారు. టీడీఆర్‌ల జారీ ప్రక్రియలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టు పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉంటేనే నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో చేరుకోవచ్చని పేర్కొన్నారు. మూసీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గండిపేట మంచిరేవుల సమీపంలో ప్రతిపాదించిన ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తక్షణమే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆలయ నిర్మాణ పనులను వేగంగా ప్రారంభించి, ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అలాగే, కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్క్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. నగర పరిసరాల్లో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక రంగానికి ప్రోత్సాహం లభించేలా బర్డ్స్ పార్క్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. మొత్తంగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును కేవలం నదీ అభివృద్ధి కార్యక్రమంగానే కాకుండా, పర్యావరణ పరిరక్షణ, పట్టణ సుందరీకరణ, పర్యాటకం, ఆధ్యాత్మిక అభివృద్ధి, ఆర్థిక పురోగతికి దోహదపడే సమగ్ర ప్రాజెక్టుగా ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. భూసేకరణ నుంచి టెండర్ల వరకు, నిధుల సమీకరణ నుంచి టీడీఆర్‌లజారీ వరకు ప్రతి అంశంలో వేగం పెంచి ప్రాజెక్టుకు కొత్త ఊపునివ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలోహెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ, జేఎండీతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

# నిర్మాణానికి వడివడిగా అడుగులు

మొదటి పేజీ తరువాయి...

టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన .దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి గారు తెలిపారు

ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు.

27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర , 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ ( ఎల్‌ఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్‌డబి క్వార్టర్స్,పోచారం ( ఎల్‌ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు.

మరో నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల ఎంపిక

క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు .ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం లో హయత్‌నగర్ గ్రామంలోని అమంగల్, గోషామహల్ నియోజకవర్గంలోని నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గంలోని జమిస్తాన్‌పూర్ (ఆర్టీసీ క్వార్టర్స్), చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడలో (ఫలక్‌నుమా సమీపంలో) ఇళ్లు నిర్మించేందుకు వీలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు ఇందిరమ్మ టవర్స్ కోసం సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాలకు వర్తింపజేసిన నిబంధనలే ఈ కొత్త దరఖాస్తులకూ వర్తిస్తాయన్నారు. ఇందిరమ్మ టవర్స్ ప్రత్యేకత కేవలం అపార్ట్‌మెంట్‌లో ఒక ఇల్లు ఇవ్వడంలోనే లేదని నగరంలో విలువైన భూమిపై ఒక కుటుంబానికి శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిపాదిత ప్లాట్ విస్తీర్ణం 525 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20--25 గజాల భూమిని లబ్ధిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నామని ప్రాంతాన్ని బట్టి లబ్ధిదారులకు అందే భూమి విలువ రూ.60 లక్షల నుంచి రూ.కోటికి పైగా ఉండనుందన్నారు. ఇంత విలువైన ఆస్తిని పేద కుటుంబానికి అందించడంతో పాటు, ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తోందని లబ్ధిదారుడి వాటా కేవలం రూ.6 లక్షలు మాత్రమే, అది కూడా నాలుగు విడతల్లో చెల్లించే విధంగా అవకాశం కల్పించామన్నారు.

జీవితాంతం అద్దె ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నుంచి ఒక పేద కుటుంబాన్ని బయటకు తీసుకువచ్చి, నగరంలోనే సొంతింటి యజమానిగా నిలబెట్టడమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యమన్నారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం



మొదటి పేజీ తరువాయి...

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

సమస్య ను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు.

భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని

# కష్టపడి చదవాలి

మొదటి పేజీ తరువాయి...

పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ, విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు తమకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు.

ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని హనుమంతరావు అన్నారు. ముఖ్యమంత్రి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. విద్యార్థులు ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ప్రస్తుతం ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు రానున్న రోజుల్లో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హనుమంతరావు తెలిపారు.

వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కాగా, జిల్లాకు చేరుకున్న బి.సి అభివృద్ధి, సంక్షేమ సలహాదారు వి. హనుమంతరావుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో బి.సి అభివృద్ధి అధికారి విష్ణు నందన్, డి.సి.సి.అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, గురుకుల పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్లలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు

మొదటి పేజీ తరువాయి...

పూర్తి అయ్యాయని, వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీటి పైప్‌లైన్ అనుసంధానం జరుగిందని తెలిపారు. అలాగే అంతర్గత రోడ్ల నిర్మాణం, రవాణా సౌకర్యం కల్పించేలా పనులు జరుగుతున్నాయని, నిర్మాణాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల బిల్లులను ఖాతాలో జమ అవుతాయని చెప్పారు. ఇక్క ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టి తీసుకురావాలని తెలిపారు. ప్రజల మౌళిక అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి కుటుంబానికి త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాలు సమగ్రంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేదలు మౌళిక సదుపాయాల కొరతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన గృహ నిర్మాణం పూర్తి చేయించడమే లక్ష్యమని అన్నారు. వెలుగుమట్ల కాలనీలో విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థ వంటి అన్ని సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేసి ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. సామాజిక వసతులను కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామని వెల్లడించారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకోవాలని మంత్రి సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్దేశిత గడువులోనే అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు డి. జయచందర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల అడ్డుకట్టకే డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు



మొదటి పేజీ తరువాయి...

ధర్మపురి నియోజకవర్గంలో మొత్తం 80,873 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, గొల్లపల్లి మండలంలోని లిలి34 రేషన్ షాపుల పరిధిలో 15,185 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి స్మార్ట్ రేషన్ కార్డుపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేయడం ద్వారా కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను డిజిటల్ విధానంలో తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా రేషన్ సరుకులు పొందేలా పోర్టబిలిటీ సౌకర్యం కల్పించామని, పేదలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

అర్హులైన ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు రద్దు కాదని స్పష్టం చేశారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డుల జారీ, వివాహాల అనంతరం కుటుంబ సభ్యుల పేర్ల చేర్పు వంటి ప్రక్రియలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. మండలంలో సుమారు 17 వేల స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో అర్హులైన లబ్ధిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. త్వరలో రెండో విడత ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు చెప్పారు.అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, 50 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు, తలసేమియా, కిడ్నీ బాధితులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గొల్లపల్లి మండలంలోని నాలుగు గ్రామాల్లో తొలి విడతగా డిజిటల్ భూ ఆధార సర్వే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం భూ సరిహద్దులు, భూమి మ్యాప్‌తో కూడిన 'భూ ఆధార' కార్డులను రైతులకు అందజేయనున్నట్లు చెప్పారు. డిజిటల్ భూ సర్వే ద్వారా భూ వివరాలు మరింత స్పష్టంగా, పారదర్శకంగా నమోదు కావడంతో భూ వివాదాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో 80,873 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పాటు గొల్లపల్లి మండలంలో 15,185 కుటుంబాలకు కార్డులు అందిస్తున్న నేపథ్యంలో, ప్రతి అర్హ కుటుంబానికి కార్డు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా, ఎలాంటి జాప్యం లేకుండా అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు. రేషన్ కార్డు భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఉపయోగపడే ముఖ్యమైన ప్రామాణిక పత్రంగా మారనుందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. రేషన్ కార్డు నంబర్‌తో యాప్‌లో లాగిన్ అయి ప్రతి నెలా కేటాయించిన సరుకులు, పొందిన సరుకుల వివరాలను లబ్ధిదారులు స్వయంగా పరిశీలించుకోవచ్చన్నారు. రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే యాప్ ద్వారానే నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం ఏర్పడుతుందని తెలిపారు.డిజిటల్ విధానంతో రేషన్ కార్డుల వివరాలు అందుబాటులో ఉండటం వల్ల లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని, అర్హులైన లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు సూదన్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి,ఎంఆర్ఓ మాజీద్ ,ఏఎంసీ చైర్మన్ సంతోష్, వైస్ చైర్మన్, స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి డివిజన్‌లో జోరుగా పేకాట!

మొదటి పేజీ తరువాయి...

పేకాటకు బానిసలవుతున్న పలువురు కూలీలు, చిరు వ్యాపారులు, యువకులు తమ సంపాదన మొత్తాన్ని జూదంలో కోల్పోతున్నారని తెలుస్తోంది. మొదట సరదాగా ప్రారంభమైన పేకాట క్రమంగా వ్యసనంగా మారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అప్పులు చేసి మరీ పేకాట ఆడటంతో పాటు ఇంట్లో ఉన్న బంగారు నగలను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో ఆటల్లోకి దిగుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

### అప్పుల ఊబిలో కుటుంబాలు...

పేకాటలో డబ్బులు పోగొట్టుకున్న తర్వాత వాటిని తిరిగి సంపాదించాలనే ఆశతో మరింత డబ్బును ఆటలో పెట్టడం, చివరకు అప్పుల పాలవడం పరిపాటిగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. కుటుంబ అవసరాలకు ఉపయోగించాల్సిన డబ్బు పేకాటలో పోవడంతో భార్యాభర్తల మధ్య గొడవలు, కుటుంబ కలహాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తమవుతోంది. కొందరి కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితులు పూర్తిగా దెబ్బతింటున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఇళ్ల మధ్యనే స్థావరాలు పేకాట స్థావరాలు గతంలో నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో ఉండేవని, ప్రస్తుతం పరిస్థితి మారి జనావాసాల మధ్యనే కొందరు నిర్వాహకులు పేకాట నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బయటకు అనుమానం రాకుండా ఇళ్లలో గదులు ఏర్పాటు చేసి,పరిచయస్తులకు మాత్రమే సమాచారం అందిస్తూ ఆటలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.కొన్నిచోట్ల పేకాటకు వచ్చే వ్యక్తుల నుంచి నిర్వాహకులు ప్రత్యేకంగా కమీషన్ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

### సీసీఎస్ పోలీస్ నిఘా పెంచాలి

జిల్లాలో పేకాట స్థావరాలపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. సాధారణ తనిఖీలతో పాటు పేకాట నిర్వహిస్తున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సమాచారం సేకరించి స్థావరాలను గుర్తించాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఇళ్ల మధ్యలో రహస్యంగా సాగుతున్న పేకాట స్థావరాలపై దృష్టి సారించాలని అంటున్నారు. పేకాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తరచూ పేకాట నిర్వహిస్తున్న ప్రాంతాలను గుర్తించి నిఘా కొనసాగించాలని ప్రజలు కోరుతు న్నారు. యువత పేకాట వ్యసనానికి గురికాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేస్తున్న జూదాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ మరింత కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పేకాట కేవలం ఆట కాదు.. కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీసే వ్యసనం.అధికారులు నిఘా పెంచి పేకాట స్థావరాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### నగల విక్రయాల్లోనూ మోసం..

పేకాటలో ఉన్నదంతా పోగొట్టుకున్న కొందరు చివరకు అప్పులు తీర్చుకునేందుకు, మళ్లీ పేకాట ఆడేందుకు ఇంట్లో కుటుంబ సభ్యులకు చెందిన బంగారు నగలను సైతం విక్రయానికి తీసుకువెళ్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.అయితే ఇదే అవకాశంగా మారడంతో కొందరు బంగారు నగల దుకాణాల వ్యాపారులు సైతం 'తరుగు' పేరుతో నగల విలువలో కోత విధించి కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేకాటలో డబ్బులు పోగొట్టుకున్న బాధితులు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలను అమ్మకానికి తీసుకెళ్తున్నారు. అత్యవసర పరిస్థితిని గుర్తించిన కొందరు వ్యాపారులు నగల బరువులో తరుగు, మేకింగ్ చార్జీలు తదితర అంశాల పేరుతో భారీగా కోత విధిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఒకవైపు పేకాటకు బానిసై ఆస్తులను కోల్పోతుండగా.. మరోవైపు మిగిలిన బంగారు నగలను విక్రయించే సమయంలోనూ నష్టపోతుండటంతో కుటుంబాలు మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి జారుకుంటున్నాయి.పేకాట వ్యసనం వల్ల కూలుతున్న కుటుంబ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు పేకాట ఆడుతూ.. పాడుతూ జల్సాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### పేకాట స్థావరాలకే అన్ని పార్సిళ్లు!

### శివారు ప్రాంతాల్లో పేకాట స్థావరాలకు జోరుగా సరఫరాలు

శివారు ప్రాంతాల్లో గుట్టుగా కొనసాగుతున్న పేకాట స్థావరాలకు అన్ని రకాల పార్సిళ్లు చేరుతుండడం గమనార్హం. నిర్వాహకులు పేకాట ఆడే వారికి బీరు, విస్కీ, సోడా, వాటర్ బాటిళ్లతో పాటు చికెన్, మటన్, బిర్యానీ వంటి వంటకాలను సైతం ఆయా కేంద్రాలకు తెప్పిస్తున్న ట్లు తెలుస్తోంది. దీంతో పేకాటరాయులకు ఆకలి, దప్పిక లేకుండా గంటల తరబడి అక్కడే గడిపే పరిస్థితి నెలకొంటోంది. చివరకు తమ కుటుంబాలు, ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచించకుండా పేకాట వ్యసనంలో మునిగిపోతున్నారని విద్యావంతులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేకాట కేవలం వినోదంగా ప్రారంభమై ఆర్థిక నష్టాలకు, కుటుంబ కలహాలకు, చివరకు కుటుంబాల సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. శివారు ప్రాంతాల్లో ఇలాంటి పేకాట స్థావరాలపై పోలీసులు మరింత నిఘా పెట్టి, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### పేకాట స్థావరాలపై పోలీసుల నిఘా

### మెట్ పల్లి ఎస్ఐ పబ్బా కిరణ్

మెట్ పల్లి పేకాట స్థావరాలపై గట్టి




నిఘా ఏర్పాటు చేసినట్లు మెట్ పల్లి ఎస్సై పబ్బ కిరణ్ తెలిపారు. పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో గుట్టుగా పేకాట నిర్వహిస్తున్న నిర్వాహకులు తమ పద్ధతిని మార్చుకోవాలని ఆయన సూచించారు. పేకాట వల్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు దిగజారి, అనేక కుటుంబాలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని ఎస్సై పేర్కొన్నారు. ముఖ్యంగా యువత పేకాట వ్యసనానికి లోనుకావద్దని సూచించారు. పేకాట నిర్వహణ, జూద కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆశా వర్కర్లకు అండగా ఎమ్మెల్యే సంజయ్

**– హైదరాబాద్‌లో ధర్నాలో పాల్గొని సంఘీభావం**



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం)

హైదరాబాద్‌లోని మెడికల్ కౌన్సిల్ కార్యాలయం ఎదుట తమ సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు నిర్వహించిన ధర్నాకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సంఘీభావం తెలిపారు. ఆశా వర్కర్లతో కలిసి ధర్నాలో పాల్గొని వారి డిమాండ్లకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదన్నారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆశా వర్కర్ల హక్కుల పరిరక్షణతో పాటు వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు.

## ప్రధానోపాధ్యాయులకు అవగాహన



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం)

కోరుట్ల మండల వనరుల కేంద్రంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా సామర్థ్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ పాఠశాల విద్యలో చిన్నారులు ప్రాథమిక దశలోనే చదవడం, రాయడం, అర్థం చేసుకోవడంతో పాటు ప్రాథమిక గణిత నైపుణ్యాలను సాధించేలా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రాథమిక స్థాయిని గుర్తించేందుకు బేస్‌లైన్ అసెస్‌మెంట్ నిర్వహించడం, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన చేపట్టడం, చదవడం–రాయడం, సంఖ్యా కార్యకలాపాలను ప్రోత్సహించడం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఆటలు, కథలు, పాటలు, బోధనాభ్యసన సామగ్రి ద్వారా బోధనను ఆసక్తికరంగా మార్చాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన పురోగతిని నిరంతరం మూల్యాంకనం చేస్తూ, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రెమిడియల్ సపోర్ట్ అందించాలని, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో కార్యక్రమాల అమలుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు, వి. గంగాధర్, భారీ, జోష్ణ, సీఆర్‌పీలు పి. గంగాధర్, దేవేందర్, జ్యోతి, మన్వితతో పాటు పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి -పర్యావరణాన్ని కాపాడండి

**- డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య**




బెల్లంపల్లి టౌన్ (ప్రజాకలం ప్రతినిధి) బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎం.పీ.డీ.వో మహేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య, డి ఎఫ్ ఓ విజయకుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు మన భూమికి ప్రాణవాయువును అందించే ఊపిరితిత్తులు, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, మానవ మనుగడకు కావలసిన వనరులను అందించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్, ఎం.పీ.ఓ కృష్ణవేణి, ఏపీవో రజియా, ఏ.పి.ఎం విజయలక్ష్మి, అటవీ శాఖ అధికారులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

## కోరుట్ల నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం): తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# రీ-సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం)

జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులకు గ్రామాల రీ-సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి, భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీ-సర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రీ-సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, భూ యజమానులు, పట్టాదారులు, రైతులు, ప్రజాప్రతినిధులకు సర్వే కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, అటవీ భూములు, చెరువులు, కుంటలు, వాగులు, రహదారులు, శ్మశానవాటికలు, ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు, పాత గ్రామ పటాలు, సేత్వార్, టిప్పన్, ఖాస్రా పహాణి, ప్రస్తుత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. పాత సర్వే నంబర్లు, కొత్త భూ కమతాల మధ్య సంబంధాన్ని తెలియజేసే కోరిలేషన్ స్టేట్‌మెంట్, ఫీల్డ్ రిజిస్టర్, ల్యాండ్ పార్సిల్ మ్యాప్, గ్రామ పటం తదితర రికార్డులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రూపొందించాలని సూచించారు. భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినప్పుడు వాటిని నిర్ణీత గడువులో స్వీకరించి, రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ పాలనాధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, సర్వే బృందాలకు అవసరమైన భూ రికార్డులు, స్థానిక సమాచారం అందించాలని సూచించారు. గిర్దావర్లు రోజువారీ సర్వే పనులను పర్యవేక్షించాలని, తహసీల్దార్లు మండల స్థాయిలో మొత్తం ప్రక్రియను సమన్వయం చేస్తూ పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు. రీ-సర్వే అనేది కేవలం భూములను కొలిచే కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామంలోని ప్రతి అంగుళం భూమికి సంబంధించిన సమగ్రమైన, శాశ్వతమైన, విశ్వసనీయమైన రికార్డును రూపొందించే కీలక కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో రీ-సర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, గ్రౌండ్ ట్రూతింగ్, భూ కమతాల కొలత, మ్యాపుల తయారీ, రికార్డుల పరిశీలన, ఫారాలు–రిజిస్టర్ల నిర్వహణ, అభ్యంతరాల పరిష్కారం, తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు సవివరంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బి.ఎస్. లత అడిషనల్ కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ మరియు సర్వే–ల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు, తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్-పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

**- జిల్లాలో జేఎన్‌టీయూ కొండగట్టులో రెండు పరీక్షా కేంద్రాలు**



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం) ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్–పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం వర్షాభావ పరిస్థితులు, నీట్–పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని సీఎస్ తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే తనిఖీ చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు వంటి నిషేధిత వస్తువులను అనుమతించరాదన్నారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని సూచించారు.

**27 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి**

రాష్ట్రంలోని 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని సీఎస్ సూచించారు. ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు తదితర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు. స్థానిక కళలు, హస్తకళలు, ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యత నిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్ స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, కళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసి 'బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని సీఎస్ తెలిపారు. సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించిన నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగినట్లు తెలిపారు.

**జగిత్యాలలో రెండు పరీక్షా కేంద్రాలు**

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో నీట్–పీజీ పరీక్ష నిర్వహణకు జేఎన్‌టీయూ కొండగట్టులో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో మొత్తం 100 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లతతో పాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలి



**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,ఆగస్టు 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లాలో ఓదెల,కాల్వశ్రీరాంపూర్,రామగుండం, మంథని,పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, నిర్మాణం పూర్తయిన 2బీహెచ్‌కే ఇళ్ల కేటాయింపు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన -పట్టణ పథకం,ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణం పూర్తయి ఇంకా కేటాయించని 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని,పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు కేటాయించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లు ఖాళీగా ఉండకుండా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి,వారికి ఇళ్లను కేటాయించే ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన–పట్టణ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందేందుకు అవసరమైన లబ్ధిదారుల వివరాలన్నింటినీ సెప్టెంబర్ 5–2026లోగా ఎంఐఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుల వివరాల నమోదు,డేటా అప్‌లోడ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకం ద్వారా ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి,అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన పథకాల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ పి.పవన్ కుమార్,గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత విజ్ఞాన మేళాలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థుల ప్రతిభ

**– విభాగ్ స్థాయిలో ప్రథమ బహుమతులు కైవసం**

**– ప్రతిభ, కృషి, సృజనాత్మకతతో పాఠశాలకు కీర్తి**

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం) ప్రతిభకు కృషి తోడైతే విజయానికి హద్దులు ఉండవని శ్రీ సరస్వతీ శిశు మందిర్ (కాశిబాగ్) విద్యార్థులు మరోసారి నిరూపించారు. విభాగ్ స్థాయిలో నిర్వహించిన గణిత విజ్ఞాన మేళాలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సాధించారు. గణిత శాస్త్రంపై ఆసక్తి, సృజనాత్మక ఆలోచనా విధానం, విషయ పరిజ్ఞానాన్ని విద్యార్థులు వినూత్న రీతిలో ప్రదర్శించారు. దొనకొండ పూజ అనే విద్యార్థి విజ్ఞాన శాస్త్ర విభాగంలో ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు మరో ఘనతను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు పెండం పూజ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం కేవలం బహుమతులకు పరిమితం కాదని, వారి కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి, సరైన మార్గదర్శకత్వంతో ప్రోత్సహించడం పాఠశాల ప్రధాన లక్ష్యమన్నారు. పోటీలకు అవసరమైన శిక్షణ అందిస్తూ ప్రతి దశలో విద్యార్థులకు అండగా నిలిచిన పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విజేతలైన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్య, విజ్ఞానం, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకుమంచి పేరు తీసుకురావాలన్నారు.




## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి




సుల్తానాబాద్,ఆగస్టు 25:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎం.అక్షిత్‌కుమార్ ప్రతిభ కనబరిచాడు. అండర్–16 బాలుర లాంగ్‌జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 26, 27న హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అక్షిత్ కుమార్ పాల్గొననున్నాడు. విద్యార్థి ప్రతిభ పై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర,జాతీయ స్థాయిల్లోనూ రాణించి పాఠశాలకు, సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థికి శిక్షణ అందించిన కోచ్ సత్యంను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత,మేనేజర్ శివ,పీఈటీలు సతీష్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిజామాబాద్ ఎంపీ అరవింద్ జన్మదిన వేడుకలు..

వెల్గటూర్, ఆగస్టు 25, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల రోగు లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి జనార్ధన్, రాష్ట్ర దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి (బీజేపీ)ఓరుగంటి చంద్ర శేకర్, పెగడపెల్లి మాజీ బీజేపీ అధ్యక్షుడు గంగుల కొమురవెల్లి, వెల్గటూర్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



ప్రజా కలం
బుధవారం, ఆగస్టు 26, 2026

## భయపెడుతున్న విద్యా సంక్షోభం

భారత్‌లో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో యువత డిగ్రీ పట్టాలతో కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. అయితే ఆ చేతికి అందుతున్న సర్టిఫికెట్‌లు మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు లభించడం లేదని తేలింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యూహాత్మక, టెక్నికల్ సలహాలను అందించే అత్యున్నత థింక్ ట్యాంక్ నీతి ఆయోగ్ విడుదల చేసిన తాజా నివేదిక దేశంలోని విద్యారంగంలో ఉన్న ఒక భయానక సత్యాన్ని, విద్యా సంక్షోభాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది. నీతి ఆయోగ్ ప్రచురించిన రీఇమేజింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్ 2047 అనే పత్రం భారత్‌లో విద్యావిధానానికి, ఉద్యోగ మార్కెట్ డిమాండ్లకు మధ్య ఉన్న అగాధాన్ని బయటపెట్టింది. ఆర్థిక సర్వే 2024-25 గణాంకాలను ఉటంకిస్తూ ఈ నివేదిక వెల్లడించిన అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే, భారత్‌లో కేవలం 8.25 శాతం మంది గ్రాడ్యుయేట్లు మాత్రమే తాము అభ్యసించిన చదువులకు, అర్హతలకు తగిన ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. అంటే మిగిలిన 91.75 శాతం మంది గ్రాడ్యుయేట్‌లు తాము చదివిన చదువుకు ఎటువంటి సంబంధం లేని పనుల్లో లేదా తక్కువ వేతనాల ఉద్యోగాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. లేదా అసలు ఉద్యోగమే లేకుండా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇది కేవలం నిరుద్యోగ సమస్య మాత్రమే కాదు, విద్యార్థుల చదువులకు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలనకు మధ్య ఏర్పడిన లోతైన అగాధం. ఈ సంక్షోభం ఎందుకు ఏర్పడింది, లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్న ఎందుకు ఏర్పడింది? లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్నా ఎందుకు నిరర్థకంగా మారుతున్నాయో నివేదిక చెప్పింది. ఈ నివేదికలోని అంశాలు సంచలనం సృష్టిస్తున్నాయి. యువత తమ అమూల్యమైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ఖర్చు చేసి డిగ్రీలు పొందుతున్నప్పటికీ, ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన కనీస నైపుణ్యాలు వారిలో ఉండం లేదనే వాస్తవాన్ని ఈ నివేదిక నిరూపించింది. ఇది కేవలం ఒక విధానపరమైన పత్రం కాదు. భారత్‌లోని విద్యావ్యవస్థ మూలాలను ప్రశ్నించే ఒక తీవ్రమైన హెచ్చరిక మన విద్యా సంస్కరణలు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే దేశ ఆర్థిక పురోగతి దెబ్బతినే ప్రమాదం ఉంది. భారత్‌లో ఉన్నత విద్య కోసం విపరీతంగా ఖర్చు చేసిన, సంవత్సరాల తరబడి శ్రమించి పట్టాలు పొందుతున్న యువత సంఖ్య నానాటికీ పెరుగుతోంది. కానీ, ఈ డిగ్రీల వల్ల వారికి మంచి కెరీర్ లభించడం లేదు. భారత్‌లో ఉన్నత, టెక్నికల్ విద్యావ్యవస్థలో విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాలకు, శ్రామిక మార్కెట్ ఆశించే నైపుణ్యాలకు మధ్య ఉన్న పెద్ద లోపం స్పష్టంగా కనిపిస్తోందని నీతి ఆయోగ్ గుర్తించింది. అనేక విద్యాసంస్థల్లో ఇప్పటికే కాలం చెల్లిన సిలబస్ బోధిస్తున్నారు. పరిశ్రమల అవసరాలు వేగంగా మారుతున్నప్పటికీ, ఆ మార్పులకు అనుగుణంగా సిలబస్ మారడం లేదు. దీని వల్ల విద్యార్థులు సాధించే డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు వారి నైపుణ్యాలను ప్రతిబింబించలేకపోతున్నాయి. వారికి ఉపాధి కల్పించలేకపోతున్నాయి. ప్రస్తుత విద్యావ్యవస్థ కేవలం మార్కులు, పరీక్షల ఫలితాల ఆధారంగానే విజయాన్ని అంచనా వేస్తోంది. నిజమైన ఉపాధి సామర్థ్యాన్ని పెంచడం లేదు. డిగ్రీ పూర్తి చేసిన ఒక యువకుడు లేదా యువతి సమాంలోకి అడుగుపెట్టినప్పుడు , తాము సాధించిన చదువు మార్కెట్ అవసరాలకు ఎంతమాత్రం సరిపోవడం లేదని గ్రహిస్తున్నారు. ఈ పరిస్థితి గ్రాడ్యుయేట్లో నిరాశను పెంచుతోంది. భారత్‌లో సాధారణ సంప్రదాయ డిగ్రీల వైపు విద్యార్థులు విపరీతంగా ఆసక్తి చూపడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలోని గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. దే?శంలో అండర్ గ్యాడ్యుయేట్ కోర్సుల్లో చేసిన మొత్తం విద్యార్థుల సంఖ్య 3.4 కోట్లు. ఇందులో కేవలం బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సుల్లోనే ఏకంగా 1.13 కోట్ల మంది చేరారు. ఇక బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులను కలిపి చూస్తే 2 కోట్లకు దాటిపోతుందీ సంఖ్య. భారత్‌లో ఉన్నత విద్యా వ్యవస్థ ప్రస్తుతం ఒక భారీ ప్యాక్టరీలా మారింది. ఇది ఏటా లక్షలాది మంది గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తోంది. కానీ వారిలో ఎంతమంది ఉద్యోగానికి సిద్ధంగా ఉన్నారనే ప్రశ్న వచ్చినప్పుడు సమాధానం దొరకడం లేదు. దీనికి జనరిక్ డిగ్రీ వ్యవస్థే కారణం. ఈ సంప్రదాయ కోర్సులు విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పరీక్షిస్తాయే తప్ప వారిలో విశ్లేషణాత్మక ఆలోచనను, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని పెంచవు. ఈ కారణంగానే చాలా కంపెనీలు డిగ్రీలు ఉన్నప్పటికీ కొత్త గ్రాడ్యుయేట్‌లకు మళ్లీ మొదటి నుంచి శిక్షణ ఇవ్వాల్సి వస్తోంది. కనీసం ఈమెయిల్ రాయడం, ఎక్సెల్ షీట్ల తయారీ, టైపింగ్, లాంటి ప్రాథమిక నైపుణ్యాలు కూడా సంప్రదాయ బీఏ, బీఎస్సీ, కోర్సుల్లో నేర్పించడం లేదు. ఇది యువకులకు శాపంగా మారుతోంది. కార్పొరేట్ రంగానికి, ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు సంప్రదాయ చదువుల ద్వారా లభించపోవడంతో , దేశంలోని కోట్లాది మంది యువతకు ప్రభుత్వం ఉద్యోగాలే ఏకైక ఆశ్రయంగా మారుతున్నాయి. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు సాధించాలంటే కావాల్సిన నైపుణ్యాలు లేకపోవడం, ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వ కొలువుల వైపు పరుగులు పెడుతున్నారు. నీటి ఆయోగ్ తన నివేదికలో కేవలం సిలబస్‌లోని లోపాలను మాత్రమే కాకుండా కళాశాలల నిర్వహణలోని అనేక ఇతర లోపాలను కూడా ఎండగట్టింది. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థల్లో కరికులం దాటి విద్యార్థులకు లభించాల్సిన కనీస ఉపాధి మద్ధతు కొరవడిందని పేర్కొంది. విద్యాసంస్థల్లోని విద్యార్థులు కనీసం ప్రొఫెషనల్ రెజ్యూమ్ ఎలా రాయాలి, మాక్ ఇంటర్వ్యూలు ఎలా నిర్వహించాలి, ఉద్యోగాల కోసం ఎలా శోధించాలనే విషయాలపై ఎటువంటి అవగాహన ఉండటం లేదు. దీని వల్ల విద్యార్థులు నేరుగా జాబ్ మార్కెట్‌లోకి వచ్చినప్పుడు ప్రతిభ ప్రదర్శించలేకపోతున్నారుఅధ్యాపకులు సరికొత్త టెక్నాలజీ, సబ్జెక్ట్ బోధిస్తున్నప్పటికీ వారికి పరిశ్రమల అవసరాలపై కనీస అవగాహన ఉండటం లేదు. తగిన మౌలిక సదుపాయాలు, ల్యాబ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితమవుతున్నారు. ఈ లోపాలు దేశంలో ఒక విషవలయాన్ని సృష్టిస్తున్నాయి. పరిశ్రమల యాజమాన్యాలు అనుభవం ఉన్న అభ్యర్థును కోరుకుంటాయి. కానీ కొత్త పట్టాలు పొందిన గ్రాడ్యుయేట్‌లకు ఎలాంటి ప్రాక్టికల్ అనుభవం ఉండటం లేదు.

# మైనారిటీల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

**టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ - మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు,కాశ ముస్లింలకు రాతి కటింగ్ యంత్రాల పంపిణీ**







పెద్దపల్లి,ఆగస్టు25:
(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్స్‌లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను,కాశ ముస్లిం లబ్ధిదారులకు రాతి కటింగ్ యంత్రాలు చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనారిటీ వర్గాల సామాజిక,ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యావంతులైన మైనారిటీ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రూ.50 వేల వరకు సబ్సిడీ అందించే పథకాల్లో భాగంగా కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని,వీటి ద్వారా మహిళలు ఇంటి వద్దే కుట్టు పనులు చేసుకుంటూ ఆదాయం పొందుతూ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవవచ్చని అన్నారు. కాశ ముస్లిం కుటుంబాలకు రూ.70 వేల విలువైన రాతి కటింగ్ యంత్రాలను రూ.60 వేల సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. ఈ యంత్రాల ద్వారా వారి పనిభారం తగ్గడంతో పాటు ఉపాధి,ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

**మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట**

**- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు...** గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులే ప్రస్తుతం కూడా పనిచేస్తున్నప్పటికీ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు వేగం గణనీయంగా పెరిగిందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. గతంలో పెద్దపల్లి జిల్లాలో కేవలం 200 కుట్టు మిషన్లు మాత్రమే పంపిణీ చేయగా,పెద్దపల్లి పట్టణంలో 70 మిషన్లు మాత్రమే పంపిణీ చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఒక్కరోజులోనే 600 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తలకు ప్రజా ప్రభుత్వంలో తగిన గుర్తింపు,గౌరవం లభిస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ నియామకం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాశ ముస్లిం వర్గాలకు చెందిన 60 మంది లబ్ధిదారులను గుర్తించి,ఒక్కొక్కరికి రూ.60 వేల సబ్సిడీతో 60 రాతి కటింగ్ యంత్రాలను పంపిణీ చేశామని తెలిపారు. వీటి మొత్తం సబ్సిడీ విలువ రూ.36 లక్షలు అని వివరించారు. అదేవిధంగా 600 మంది మైనారిటీ కుటుంబాలకు ఒక్కొక్కటి రూ.12 వేల విలువైన కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని,వీటి మొత్తం విలువ రూ.72 లక్షలు అని తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. రాఘవాపూర్ గ్రామంలో మైనారిటీల శ్మశానవాటిక కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించామని చెప్పారు. పెద్దపల్లి పట్టణంలో కూడా మైనారిటీల శ్మశానవాటిక కోసం 8 గుంటల విలువైన స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పెద్దపల్లిలో షాదీఖానా నిర్మాణానికి కూడా స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మైనారిటీ కుటుంబాలు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు,మైనారిటీ ప్రజాప్రతి నిధులు,సంబంధిత అధికారులు,మైనారిటీ మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**- మార్కెట్ యార్డులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి**



ధర్మారం, ఆగస్టు 25 : (ప్రజాకలం ప్రతినిధి)

మండల కేంద్రం లో సుమారు 1.56 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగన్ వాడి భవనాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ధర్మారం మార్కెట్ యార్డు లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లా డుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. నూతన పీహెచ్‌సీ భవనం అందు బాటులోకి రావడం తో మండల ప్రజలకు వైద్య సేవలు మరింత సులభ తరం కానున్నాయని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల కు ఆహార భద్రత కల్పించ డంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాల ను అమలు చేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ధర్మారం మండల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, లబ్ధి దారులు పాల్గొన్నారు.

## అన్నారం దర్గాలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పూజలు



(వరంగల్/ పర్వతగిరి)ఆగస్టు 25, ప్రజాకలం ప్రతినిధి.

ప్రముఖ యాత్ర స్థలం అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబా దర్గాలో తెలంగాణ రాష్ట్ర మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కల్లెడ సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా దర్గా పూజారులు ఘనంగా సన్మానం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు షేక్ షబ్బీర్ అలీ, బుర్ర యాకయ్య, షేక్ ఆజాద్, దర్గా సిబ్బంది వర్ధన్నపేట నియోజకవర్గం నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## వాగులో మహిళ మృతదేహం లభ్యం

**మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామంలో విషాద ఘటన**



మెట్ పల్లి రూరల్, ఆగస్టు 25:( ప్రజా కలం ); మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామానికి చెందిన బండారి రాజేశ్వరి (50), భర్త రాజమల్లయ్య, యాదవ కులానికి చెందిన ఆమె గత కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంట్లో ఎవరికీ సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లిపోయింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సోమవారం (ఆగస్టు 24) సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో చౌలమద్ది గ్రామ శివారులోని వాగులో నీటిలో ఓ మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని బండారి రాజేశ్వరిగా కుటుంబ సభ్యులు గుర్తించినట్లు సమాచారం. మృతురాలి కుమార్తె మదరవేని మాలతి, భర్త రాజేందర్, జగ్గాసాగర్ గ్రామం, ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆమె వాగులో ఎలా పడి మృతి చెందిందనే విషయంపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక, దర్యాప్తు పూర్తయిన తర్వాతే మృతికి గల పూర్తి కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## పిల్లలు లేరనే మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

**- ఆత్మకూరులో విషాదం**



మెట్ పల్లి రూరల్, ఆగస్టు 25:( ప్రజా కలం ):

మెట్ పల్లి మండలం ఆత్మకూరు లో మున్నూరు కాపు కులానికి చెందిన మాకునూరి రమేష్ (45) కుమారుడు రోహిత్ (27) పిల్లలు లేరనే మనస్తాపంతో మంగళవారం ఉదయం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆత్మకూరు మండలంలోని మాకునూరి రమేష్ నివాసంలో చోటు చేసుకుంది. మాకునూరి రమేష్‌కు ఒక కొడుకు (రోహిత్, 27), ఒక కూతురు (రోహిణి, 25) ఉన్నారు. ఇద్దరికీ వివాహాలు జరిగాయి. అయితే, రోహిత్‌కు సంతానం కలగలేదు. దీంతో గత కొన్ని రోజులుగా అతను మానసికంగా కుంగిపోయి, దిగులుగ కనిపిస్తున్నాడు. మరోవైపు, రోహిత్ సోదరి రోహిణికి సంవత్సరం క్రితం ఒక పాప జన్మించగా, సోమవారంమరో పాప జన్మించింది. ఈ విషయం తెలిసిన రోహిత్‌కు తనకు పిల్లలు పుట్టలేదనే బాధ మరింత పెరిగి, జీవితం పట్ల విరక్తి చెందాడు. దీంతో మంగళవారం ఉదయం ఇంటి మేడపై ఉన్న దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి రమేష్ వెళ్లి చూసేసరికి రోహిత్ అప్పటికే మృతి చెందాడు. స్థానికులు మరియు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏవో శశికళకు ఘన వీడ్కోలు

**- సేవలను కొనియాడిన ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం) జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలనాధికారి (ఏవో)గా సేవలందించి బదిలీపై వెళ్తున్న శశికళకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఘనంగా వీడ్కోలు పలికారు. డీపీవోలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. శశికళ విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ కనబరుస్తూ కార్యాలయ పరిపాలనను సమర్థవంతంగా నడిపించారని కొనియాడారు. తోటి అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో బదిలీలు సహజమని, కొత్త ప్రాంతంలోనూ ఇదే అంకితభావంతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం శశికళ మాట్లాడుతూ. ఎస్పీ మార్గదర్శకత్వంలో పనిచేయడం గొప్ప అనుభవమని, జిల్లా సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, సూపరింటెండెంట్లు శ్రీనివాస్, నయీమ్, డీపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధురాలి మృతి కేసును ఛేదించిన పోలీసులు

**- సహకరించిన గ్రామస్తులకు ఎస్పీ సత్కారం**



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాకలం)

తిమ్మాపూర్ శివారులో సంచలనం సృష్టించిన వృద్ధురాలి మృతి కేసును జగిత్యాల రూరల్ పోలీసులు కేవలం 4 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు కీలక ఆధారాలు అందించి సహకరించిన స్థానిక గ్రామస్తులు దోమల రవి, దోమల గంగాధర్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. నిందితుడికి సంబంధించిన బైక్ ఫోటోలను సకాలంలో పోలీసులకు చేరవేసి కేసు దర్యాప్తులో రవి, గంగాధర్ కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, నేర సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కేసును శరవేగంగా ఛేదించిన జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్సై ఉమాసాగర్, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సర్పంచ్ సుమన్ బాయి



తానూర్, ఆగస్టు 25(ప్రజా కలం): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను దత్తత తీసుకొని భవిష్యత్తు తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించాలని వడ్గాం గ్రామ సర్పంచ్ సుమన్ బాయి -గోవింద్ పటేల్ పిలుపునిచ్చారు, మండలంలోని వడ్గాం గ్రామంలో మంగళవారం విని మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కన్నుల పండువగా సాగింది, స్థానిక పాఠశాల ఆవరణలో మరియు రహదారులకు ఇరువైపులా ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులతో కలిసి సర్పంచ్ మొక్కలు నాటారు,ఈ సందర్భంగా సర్పంచ్ సుమన్ బాయి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఇంటింటికి కనీసం రెండు మొక్కలైనా పెంచాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,నాయకులు, ఉపాధ్యాయులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెన్షన్ లకు ఆగస్టు 31 వరకు దరఖాస్తులు చేసుకోండి

## - మండల పరిషత్ అధికారి సిహెచ్ గణేష్

ఇబ్రహీంపట్నం ఆగస్టు 25( ప్రజా కలం ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం లోని అన్ని గ్రామాల ప్రజల కి కొత్త పెన్షన్ దరఖాస్తులకు( వితంతులు, దివ్యంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, పైలేరియా, డయాలసిస్) ఈ నెల ఆగస్టు 31 వరకు మాత్రమే దరఖాస్తూ లు స్వీకరించబడును. కావున నిర్ణిత సమయములో దరఖాస్తూ దారులు దరఖాస్తూ చేసుకోగలరని ఎంపీడీఓ సిహెచ్ గణేష్ తెలిపారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

## లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ కోచ్ రానా మల్లేష్



నాగర్‌కర్నూల్ ఆగస్టు 25 (ప్రజాకలం ):

నాగర్‌కర్నూల్ లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఈనెల 26 27 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ కోచ్ రానా మల్లేష్ తెలిపారు అదేవిధంగా హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ స్టేట్ యూత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026 పోటీ లో పాల్గొంటారన్నారు. అండర్-14 ట్రయాథ్లాన్ విభాగంలో నవదీప్,అండర్-16 600 మీటర్ల పరుగులో గణేష్ అండర్-20 400 మీటర్ల పరుగులో అజయ్, అండర్-20 3కిలోమీటర్ల పరుగు పోటీలకు నవీన్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా కోచ్ రాణా మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి, జాతీయస్థాయి పోటీలకు కూడా అర్హత సాధించి జిల్లాకు మరింత కీర్తి తేవాలని ఆకాంక్షించారు. క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో రాణిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థుల కృషితో పాటు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీస్తూ యువ క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్న లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్‌ను పలువురు అభినందించారు.

# ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఆగస్టు 27న మహాధర్నా

## టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు పిలుపు

ఆళ్లపల్లి, ఆగస్టు 25,(ప్రజాకలం) ఆళ్లపల్లి మండల పరిధిలోని మైలారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు మాట్లాడుతూ, టిజిఈజేఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహాధర్నాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం వెంటనే పీఆర్సీ నివేదికను తెప్పించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 25ను సవరించాలని, జీవో 190ను నేరుగా అమలు చేయాలని, టెట్ వెయిటేజ్ మార్కులను తగ్గించాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఐక్యతే తమ బలమని, ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలను తిప్పికొట్టి అందరూ ఒకే వేదికపై ఉద్యమంలో పాల్గొనాలని జోగా రాంబాబు పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల సాధనలో ఈ మహాధర్నా కీలక ఘట్టమని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అన్ని సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోతు భోజ్యా, కొమరం వసంతరావు, కొమరం లాలయ్య, ఎన్. రామకృష్ణ, హరినాథ్, కుమార్ రాజా, శ్రీను, చిన్నా తదితరులు పాల్గొన్నారు.




## సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో

# అత్యాధునిక ఏక్మో సేవలు..

## - మరింత పటిష్టమైన అడ్వాన్స్డ్ క్రిటికల్ కేర్ సదుపాయం

హనుమకొండ ఆగస్టు 25 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ బాలసముద్రం లోని యశోద హాస్పిటల్ లో తీవ్రమైన గుండె ఊపిరితిత్తుల వైశాల్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషంట్ల కోసం సోమాజిగూడ యశోద హాస్పిటల్ అడ్వాన్సుడ్ ఎక్స్ట్రా కోర్పోరియల్మెంబ్రేన్ ఆక్సిజనేషన్ ఏక్మో సపోర్ట్ ను అందిస్తుందని సాధారణ చికిత్సలు సరిపోనప్పుడు గుండె ఊపిరితిత్తుల పనితీరుకు తాత్కాలికంగా మద్దతు ఇచ్చే ఒక అత్యాధునిక లైఫ్ సపోర్ట్ విధానమే ఈ ఏక్మో రక్తాన్ని ఆక్సిజనేట్ చేస్తుందని రక్తంలో ఆక్సిజన్ నింపుతుందని,కార్బన్ డయాక్సైడ్ తొలగిస్తుందనీ తిరిగి శరీరంలోకీ పంపిగ్ చేస్తుందని తద్వారా ముఖ్యమైన అవయవాలు తిరిగి కోలుకోవడానికి తగిన సమయం లభిస్తుందన్నారు. పేషంట్ల గుండె ఊపిరితిత్తులు కోలుకోవడానికి వారికి ఖచ్చితమైన చికిత్స అందించడానికి ఏక్మో ఎంతో కీలకమైన సమయాన్ని అందిస్తుందని ఏక్మో చికిత్స విజయవంతం కావాలంటే కేవలం టెక్నాలజీ ఉంటే సరిపోదని పేషెంట్ కు సరైన సమయంలో ఏక్మో ఎంచుకోవడం వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడం నిరంతర పర్యవేక్షణ అలాగే ఇంటెన్సీవిస్టులు,సర్జన్లు నర్సులు,ఫర్ఫ్యూజనిస్టులు, ఇతర స్పెషలిస్టుల మధ్య సమన్వయం ఎంతో అవసరం ఉంటుందని ఈ అడ్వాన్సుడ్



లైఫ్ సపోర్ట్ అవసరమైన రోగులకు 24 గంటల పాటు సమగ్రమైన క్రిటికల్ కేర్ అందించడానికి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లోని మల్టీడిసిప్లనరరీ బృందం కట్టుబడి ఉందని యశోద హాస్పిటల్ సోమాజిగూడ డాక్టర్ హరి ప్రసాద్ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ మెడిసిన్ ఖూరా తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని యశోద హాస్పిటల్స్ కు సోమాజిగూడ సికింద్రాబాద్ మలక్పేట హైటెక్ సిటీలలో నాలుగు ఆసుపత్రిలు ఉన్నాయని వీటిలో మొత్తం 4,000 బెడ్ల సామర్థ్యం ఉన్నాయని వీటితోపాటు నాణ్యత అద్భుతమైన సేవలు పేషెంట్ల పట్ల అనుభూతి నిరంతరం కొనసాగిస్తూ యశోద గ్రూప్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను తక్కువ ధరలకు అందిస్తుందన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర్ ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణాన్ని

# తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

ఇబ్రహీంపట్నం ఆగస్టు 25 ప్రజా కలం ప్రతినిధి

ఇబ్రహీంపట్నం మండలం ములారంపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర్ ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణాన్ని వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేయగా, యూరియా బుకింగ్ యాప్‌లో నమోదైన బుకింగ్స్ మరియు ఈపాస్ ద్వారా జరిగిన యూరియా విక్రయాల వివరాల్లో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించబడింది.రైతులకు ఎరువుల పంపిణీలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన విధానాలను పాటించకుండా విక్రయాలు జరిపినట్లు గుర్తించినేపథ్యంలో, కోరుట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు ( ఏ డి ఏ ) డి. రమేష్ ఆదేశాల మేరకు, సంబంధిత ఎరువుల లైసెన్స్‌ను 24.08.2026 నుండి సస్పెండ్ చేయడం జరిగింది.ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని ఎరువుల డీలర్లకు వ్యవసాయ శాఖ తరఫున సూచనలు జారీ చేయడం



జరిగింది. డీలర్లు తప్పనిసరిగా ఈపాస్ ద్వారా జరిగే ప్రతి విక్రయాన్ని సక్రమంగా నమోదు చేయాలి.స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించి నవీకరించాలి.వాస్తవ స్టాక్ మరియు రికార్డుల్లో నమోదైన స్టాక్‌లో ఎటువంటి వ్యత్యాసం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.వ్యవసాయ శాఖ, ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు మరియు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి.ఎరువుల విక్రయాలు మరియు పంపిణీలో నిబంధనలను ఉల్లంఘించినట్లు, రికార్డులు సక్రమంగా నిర్వహించనట్లు లేదా ఈపాస్ భౌతిక స్టాక్ వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించిన పక్షంలో నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని మండల వ్యవసాయ అధికారి ఏ. రాజ్ కుమార్ తెలిపారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వ పాలన

## రూ.1.39 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి,ఆగస్టు 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రైతాంగానికి పెద్దపీట వేయడమే కాకుండా,వ్యవసాయ మార్కెట్లలో రైతులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో రూ. 1.39 కోట్ల నిధులతో డ్రైన్ ప్లాట్‌ఫాం,మరుగుదొడ్ల బ్లాక్ నిర్మాణాలకు మార్కెట్ చైర్మన్‌తో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు అన్ని విధాలుగా మోసపోయారని,కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కోతలు లేకుండా సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు హయాంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తున్నామని,గత పాలకుల కల్లబొల్లి మాటలతో కాళేశ్వరం ప్రాజెక్టు కాస్తా కూళేశ్వరంగా మారిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్,డైరెక్టర్లు,సింగిల్ విండో చైర్మన్లు,పట్టణ కౌన్సిలర్లు,పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద ముద్దునూరులో ఘనంగా వన మహోత్సవం

## ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలి - జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 25 (ప్రజా కలం ):

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని భవిష్యత్ తరాల కోసం విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. పచ్చని పాఠశాలలు పచ్చని గ్రామాలు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా విస్తృతంగా మొక్కలు నాటాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు గ్రామాలు ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని సూచించారు. వృక్షాలు ఆక్సిజన్ అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడతాయని వర్షపాతం పెంపు భూగర్భ జలాల పరిరక్షణ నేల కోత నివారణలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు




అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా బాధ్యతలు కేటాయించి నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు జామనేరేడు మామిడి తదితర రకాల 100 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర సర్పంచ్ ఊర్మిలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ఎంపీడీవో చెన్నమ్మ ఎంఈఓ కురుమయ్య హెచ్ఎం మొహనాచారి అధికారులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర సర్పంచ్ ఊర్మిలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ఎంపీడీవో చెన్నమ్మ ఎంఈఓ కురుమయ్య హెచ్ఎం మొహనాచారి అధికారులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ "స్మార్ట్ రేషన్ కార్డులు" అందేలా చర్యలు..

## -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ఆగస్టు 25, ప్రజాకలం ప్రతినిధి : తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ భవనంలో ప్రభుత్వం మంజూరు చేసిన "స్మార్ట్ రేషన్ కార్డులను" జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి లక్ష్మణ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడు తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు రేషన్ కార్డులు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను అందించి, వారికి అవసరమైన నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా రేషన్ వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ధర్మపురి నియోజక వర్గంలో 80,873 రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గొల్లపల్లి మండ లంలో 34 రేషన్ షాపుల ఉండగా 15,185 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రి య చేపట్టినట్లు వివరించా రు . స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబా లకు ప్రభుత్వం ప్రవేశపెట్టె సంక్షేమ పథకాల ప్రయోజ నాలు సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ మజీద్, ఎంపిడిఓ రవీందర్ రావు, ఏఎంసి చైర్మెన్ భీమా సంతోష్,స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, సర్పంచులు ఆకుల సుమన్ గౌడ్, మ్యాక స్వామి, కాషా అంజలి, గంగారాం, గురజాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీడీఓ, సర్పంచ్



(వరంగల్/ పర్వతగిరి)ఆగస్టు 25, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రిజర్వాయర్ దగ్గర పోచమ్మ గుడి నుండి మత్తడి వరకు వెళ్లే రోడ్డుకు మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. శంకర్, గ్రామ సర్పంచ్ చీదురు శంకర్, ఉ ప సర్పంచ్ చింతకుంట్ల అనిత పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుశీల్ కుమార్, ఈసీ రాజు, ఫారెస్ట్ అధికారి సతీష్, పంచాయతీ కార్యదర్శి రఘు, టెక్నికల్ అసిస్టెంట్ రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ వార్డు సభలు

## – పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్



నాగర్ కర్నూలు ఆగస్టు 25 ( ప్రజా కలం): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ )ప్రక్రియలో భాగంగా ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. సభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనాల్లో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం నందు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ, గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సభల్లో బీఎల్ఓలు, బీఎల్ఏలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, సభలపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సభల వద్ద ఫారం-6,7,8 లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను బీఎల్ఓలు సభల్లో చదివి వినిపించాలని తెలిపారు. జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని, 01-10-2026 నాటికి 18 ఏళ్లు నిండే వారికి ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో పేర్లు వివరాల్లో తప్పులు లేదా వ్యత్యాసాలు ఉంటే ఫారం-8 ద్వారా సవరణకు అవకాశం కల్పించాలని, అర్హత లేకపోయినా జాబితాలో పేరున్న వారిపై ఫారం-7 ద్వారా అభ్యంతరాలు స్వీకరించాలని సూచించారు. అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీని త్వరగా పూర్తి చేయాలని, ప్రతి నోటీసులో విచారణ తేదీ నాటికి కనీసం 7రోజుల సమయమైనా ఉండాలన్నారు నోటీసుల అందజేత వివరాలను ఫోటోతో సహా బిఎల్ఓ ల యాప్ లో నమోదు చేయాలని విచారణ వివరాలను ఓటర్లు సమర్పించిన ఆధారాలను యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు గ్రామ వార్డు సభలకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలని సభల ఫోటోలను బిఎల్ఓ రిజిస్టర్ లో భద్రపరచాలని ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో నోటీసుల జనరేషన్ ను వేగవంతం చేస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్నికల అధికారులు ఆర్డీవోలు ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు

## ఇశ్రాయేలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ

- దివ్యాంగులకు చేయూతనందించడం అభినందనీయం..
- తల్లాడ కార్యదర్శి శ్రీహరికృష్ణ..



తల్లాడ ఆగస్టు 25 ప్రజా కలం న్యూస్ సమాజంలో వెనుకబడిన దివ్యాంగులకు స్వచ్ఛంద సేవా సంస్థలు చేయూతనందించడం అభినందనీయమని తల్లాడ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీ హరికృష్ణ అన్నారు. మంగళవారం ఇజ్రాయిల్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఖమ్మంపాటి ఇశ్రాయేలు ఆధ్వర్యంలో తల్లాడకు చెందిన బత్తుల నాగేంద్రమ్మ అనే దివ్యాంగురాలుకి వీల్ చైర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సెక్రటరీ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్నారు. అనంతరం ఇశ్రాయేలు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగురాలికి సహాయం చేయటం సంతోషంగా ఉందన్నారు. తమ సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి వెంకటేశ్వరరావు, నారపోగు ప్రసాదు, దారెల్లి బాబు, చల్లా దుర్గాప్రసాద్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మాన్య జన్మదినం సందర్భంగా చిన్నారులకు పలకలు, నోటు పుస్తకాలు పంపిణీ..




తల్లాడ ఆగస్టు 25.ప్రజా కలం న్యూస్ తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల సునీల్ కుమార్, సజీనా దంపతుల చిన్న కూతురు మాన్య (ఖుషీ) మొదటి పుట్టినరోజు సందర్భంగా ప్రీ ప్రైమరీ స్కూల్ చిన్నారులకు పలకలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. వీటిని గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కె.వి) చేతుల మీదుగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారి పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు చదువుకునే సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

- శ్రీ దుర్గా డిజిటల్ హబ్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డా. రామచంద్రు నాయక్

మరిపెడ ప్రతినిధి ప్రజా కలం న్యూస్ ఆగస్టు 25 మహబూబాద్ జిల్లా మరిపెడ: మండల కేంద్రంలో అక్కినపల్లి వెంకట్ సాయి, సన్నాఫ్ అక్కినపల్లి నరసయ్య



ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా డిజిటల్ హబ్ను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి అదే విధంగా వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలి అన్నారు అదేవిధంగా హబ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు వివిధ ఆన్లైన్, డిజిటల్, ప్రభుత్వ మరియు ఆర్థిక సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ అవేజ్, జిల్లా నాయకులు ఒంటికము యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షులు గూగుల్ రవి నాయక్, డోర్నకల్ మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, నరసన్నపేట మండల అధ్యక్షులు సోమిరెడ్డి, దంతాలపల్లి మండల అధ్యక్షులు పొడుపుగంటి హరికృష్ణ, చిన్నగూడూరు మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్పర్సన్ సునీత రవీందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వన మహోత్సవంతో ఎల్కూర్‌కు పచ్చదనం

ప్రతి ఒక్కరూ మొక్క నాటి సంరక్షించాలి - సర్పంచ్ పి. వినోద్ కుమార్

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 25, ప్రజా కలం: మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరమని అన్నారు. చెట్ల వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించడంతో పాటు వర్షాలు సక్రమంగా కురుస్తాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో కనీసం ఒక మొక్కను నాటి, దానిని బిడ్డలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. వన మహోత్సవాన్ని విజయవంతం చేసి ఎల్కూర్ గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. చెట్లు లేకపోతే భవిష్యత్తులో మానవ మనుగడకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభావతి, టీఏ నరేష్, బీసన్న, రాజబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా
# వన మహోత్సవ కార్యక్రమం

నిర్మల్ ఆగస్టు 25 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) సారంగాపూర్ మండలంలోని కౌట్ల బీట్ పరిధిలో గల అడెల్లి నందనవనంలో మంగళవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో "వన మహోత్సవ కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఎఫ్ ఎస్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, బాసర సర్కిల్ అర్పణ, గౌరవ అతిథిగా జిల్లా ఎస్పి డాక్టర్ జానకి షర్మిల పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా నిర్మల్ అడిషనల్ కలెక్టర్,వెంకటేశ్వర్లు , ప్రత్యేక అతిథులుగా, ఐ ఎఫ్ ఎస్ జిల్లా అటవీ అధికారి, సుశాంత్ సుఖ్దేవ్ బోబడే నిర్మల్, విజయలక్ష్మి, పి డి-డి ఆర్ డి ఎ , నిర్మల్, నాగిని భాను, అటవీ మండలాధికారి, నిర్మల్, శివకుమార్, అటవీ మండలాధికారి, నిఘా విభాగం, బాసర సర్కిల్, డి ఎస్పి శ్రీనివాస్ రావ్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక అడెల్లి సర్పంచ్, సారంగాపూర్ సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎం పి డి ఓ, ఎం ఈ ఓ, ఎం పి ఓ ప్రజాప్రతినిధులు, నిర్మల్ జిల్లా అటవీ క్షేత్ర అధికారులు జి.వి. రామకృష్ణారావు, కిరణ్ కుమార్, శ్రీనివాసరావు, రాథోడ్ రమేష్, శ్రీనివాస్ రెడ్డి, గీతారాణి, కల్పనా దేవి, వాణి, నజీర్ ఖాన్, ఉప అటవీ క్షేత్ర అధికారి, సారంగాపూర్, అటవీ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు వన మహోత్సవం ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, అడవుల



సంరక్షణ మరియు జీవ వైవిధ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా అడెల్లి నందనవనంలో మూడు హెక్టార్ల విస్తీర్ణంలో చేపట్టిన ప్లాంటేషన్ కార్యక్రమాన్ని మొక్కలు నాటి ప్రారంభించారు. అనంతరం వృక్షాల ప్రాముఖ్యతను వివరిస్తూ, రాబోయే రక్షాబంధన్ పండుగను "వృక్ష రక్షాబంధన్"గా నిర్వహించుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక అటవీ సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సహజసిద్ధమైన పువ్వులు, ఆకులు మొక్కల నారతో తయారు చేసిన "ప్రకృతి రాఖీ"ని అతిథులు పరిశీలించి, సిబ్బందిని అభినందించారు. తదుపరి విద్యార్థుల చేత "వృక్ష రక్షాబంధన్" కార్యక్రమాన్ని నిర్వహించి, వృక్షాలను సోదరులుగా భావించి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సందేశాన్ని అందించారు.

## కాంగ్రెస్‌తోనే రాజకీయ గుర్తింపు..
# అదే పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు

- రేగా కాంతారావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్

ఆళ్లపల్లి, ఆగస్టు 25 (ప్రజాకలం): మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇటీవల మణుగూరులో కాంగ్రెస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆళ్లపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేగా కాంతారావుకు రాజకీయంగా గుర్తింపు, భవిష్యత్తును కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయంగా ఎదిగి, ప్రస్తుతం వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌లో చేరి అదే పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.లైంగిక వేధింపుల కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీ రేగా కాంతారావుపై ఎలాంటి కేసులు పెట్టించలేదని శ్రీకాంత్ పేర్కొన్నారు. అయినప్పటికీ కావాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పు చేయకపోతే 25 రోజుల పాటు అజ్ఞాతంలో ఉండాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న వ్యక్తిగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఖండించాల్సిందిపోయి, తానే లైంగిక వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కోవడం దురదృష్టకరమన్నారు. కోర్టు నుంచి స్టే తెచ్చుకుని ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఉనికి చాటుకునేందుకు కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని



ప్రశ్నించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే చేపడుతోందని శ్రీకాంత్ అన్నారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ అభివృద్ధిని ఓర్వలేకనే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై రేగా కాంతారావు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలంతా వాస్తవాలను గమనిస్తున్నారని, ఇప్పటికైనా అసత్య ఆరోపణలు, ప్రచారాలు మానుకోవాలని శ్రీకాంత్ హితవు పలికారు. లేనిపక్షంలో భవిష్యత్తులో బీఆర్ఎస్ రాజకీయంగా మరింత ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నులకతాటి శ్రీను, మండల అధ్యక్షులు ఇందు కుమార్, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, రాయపాడు సర్పంచ్ ఎర్రయ్య, కాంగ్రెస్ నాయకులు వీరభద్రాచారి, భరత్, బుర్ర వెంకన్న, పాయం సత్యనారాయణ, బూర్క రవి, మంద సాయిరాజ్, ప్రశాంత్, సాయి, కీసరి లాలు, సంపత్, తులం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల




నిర్మల్ ఆగస్టు 25 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) నిర్మల్ జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సానుకూలంగా విని, చట్టపరంగా సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం నమోదు చేసి, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాలని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిరంతరం నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేసి దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. మహిళలు, బాలల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.బీట్ వ్యవస్థను పటిష్టం చేసి గ్రామాల్లో నిరంతరం పర్యటించాలని, డయల్-112 ద్వారా వచ్చే సమాచారంపై వెంటనే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, ఇతర రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె ఆదేశించారు. ఈ తనిఖీ లో డీఎస్పీ శ్రీనివాస్, నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు

## గ్రామాలను అనుసంధానం చేస్తూ మెరుగైన రహదారుల నిర్మాణం

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 25: ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలను అనుసంధానం చేస్తూ మెరుగైన రహదారులను ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ లిశ్రీమతి డీకే అరుణ తో కలిసి హన్వాడ మండలంలోని హన్వాడ నుంచి గుడి మల్కాపూర్ వరకుాపీ+ఈ నిధులు రూ.3.97 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని అన్నారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ప్రజల ప్రయాణ ఇబ్బందులు తొలగడంతో పాటు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. హన్వాడ మండలంలోని గ్రామాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసి రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రహదారుల అభివృద్ధితో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎంపి లిశ్రీమతి డికె అరుణ లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ , డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, జి.నర్సింహులు, టంకర కృష్ణయ్య యాదవ్, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డందొడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 25, ప్రజా కలం: ధరూర్ మండలం పరిధిలోని గుడ్డందొడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పద్మావతి నరసింహులు ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల విధానంతో రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, జీపీ ఓలు, రేషన్ డీలర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ దరఖాస్తులకు
# ఈ నెల 31 చివరి గడువు

నాగర్‌కర్నూల్ ఆగస్టు 25 (ప్రజాకలం ): నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఆసరా పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 31 చివరి గడువు అని




అర్హత కలిగిన దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి సూచించారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నప్పటికీ వివరాలు సక్రమంగా ఇవ్వని వారు, అవసరమైన పత్రాలు సమర్పించని వారు కూడా వివరాలను సరిచేసుకుని సంబంధిత పత్రాలను అధికారులకు ఇవ్వాలని సూచించారు. దరఖాస్తులను నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు దరఖాస్తుతో పాటు ఫోటో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, ప్రభుత్వ రంగ బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను జత చేయాలని తెలిపారు. అర్హులైన ఒంటరి మహిళలకు అవసరమైన ధ్రువీకరణ పత్రం మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మున్సిపల్ అధికారులు కోరారు.

## తల్లాడ మేజర్ పంచాయతీలో ఘనంగా వనమహోత్సవం..




తల్లాడ ఆగస్టు 25 ప్రజా కలం న్యూస్ తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో వనమహోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ,హరితహారం లక్ష్యంగా మండల కేంద్రంలో విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) ఉమా, తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, తల్లాడ గ్రామ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో వృక్షాల పాత్ర కీలకమన్నారు. అనంతరం సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామాన్ని హరిత గ్రామంగా మార్చేందుకు పంచాయతీ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని, నాటిన ప్రతి మొక్కను రక్షించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సెక్రటరీ, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు...

## అన్నారుగూడెంలో ఘనంగా హరితహారం

- ప్రారంభించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కె.వి.

తల్లాడ ఆగస్ట్ 26, ప్రజా కలం న్యూస్ : అన్నారుగూడెం గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొక్కలు నాటి,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు.పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు,వార్డు మెంబర్ గడేసుల ఆనందరావు, పంచాయతీ సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, నాయకులు పొన్నం కృష్ణయ్య, చలపతిరావు, వెంకటేశ్వర్లు,కొత్తపల్లి దానయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు,సిబ్బంది మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఖమ్మం జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడిగా అబూరి హరిబాబు

- జిల్లా ప్రధాన కార్యదర్శిగా సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్

పాలేరు ఆగస్టు 25( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం నగరంలోని మంగళవారం తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి పూసలూరి నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో నూతన జిల్లా నాయకత్వాన్ని ప్రకటించారు.ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కొణిజర్ల మండలం గోపవరం సర్పంచ్ అబూరి హరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూసుమంచి మండలం గురువాయిగూడెం సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు అబూరి హరిబాబు, ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్షం నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచుల హక్కులు, గ్రామస్థాయి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీల సర్పంచులను సమన్వయం చేసుకుంటూ పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన అబూరి హరిబాబు, బానోత్ బిక్షం నాయక్లకు పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.



## జడ్చర్ల మినీ గురుకులంలో మొక్కలు నాటిన అధికారులు

విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు

జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్ రెడ్డి




మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 25: వన మహోత్సవంలో భాగంగా జడ్చర్ల మినీ గురుకులంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్, ఏపీవో విజయ్ భాస్కర్, సర్పంచ్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాజేష్ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వన మహోత్సవం సందర్భంగా నాటిన మొక్కలను సంరక్షిస్తూ అవి భవిష్యత్తులో పెద్ద వృక్షాలుగా ఎదిగేలా బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మొక్కల పెంపకం వల్ల పర్యావరణ సమతుల్యత, స్వచ్ఛమైన గాలి, పచ్చదనం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు కూడా మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని, పాఠశాల పరిసరాలను పచ్చదనంతో నింపేందుకు కృషి చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ ఐక్యవేదిక జోనల్ మీడియా సెక్రటరీగా బోడ నర్సింగ్ నాయక్

మరిపెడ ప్రతినిధి ప్రజాకాలం న్యూస్ ఆగస్టు 25 లంబాడీ ఐక్యవేదిక (లైవ్) ఖమ్మం-కొత్తగూడెం-మహబూబాబాద్ జోనల్ మీడియా సెక్రటరీగా బోడ నర్సింగ్ నాయక్ను నూతనంగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు లంబాడీ ఐక్యవేదిక నాయకులు, ప్రతినిధులు అభినందనలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి కీలకమైన బాధ్యతను అప్పగించిన లంబాడీ ఐక్యవేదిక నాయకత్వానికి బోడ నర్సింగ్ నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు లంబాడీ సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల పరిధిలో లంబాడీ సమాజానికి సంబంధించిన సమస్యలు, హక్కులు, అభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. సమాజానికి సంబంధించిన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ, లంబాడీ ఐక్యవేదిక కార్యకలాపాలను ప్రజలకు చేరువ చేయడంలో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.అప్పగించిన బాధ్యతను ఒక పదవిగా కాకుండా సమాజ సేవకు లభించిన అవకాశంగా భావించి నిబద్ధతతో పనిచేస్తానని బోడ నర్సింగ్ నాయక్ స్పష్టం చేశారు. తనకు సహకరిస్తున్న నాయకులు, యువత, సామాజిక కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## పాల్వాయి ఓట్లను.. పాల్వాయిలోనే ఉంచాలి

140 ఓట్ల బదిలీపై గ్రామస్థుల ఆందోళన.. తహసీల్దార్‌కు వినతి

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 25, ప్రజా కలం: మల్దకల్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన 140 ఓట్లు పావనం పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నంబర్ 191కు బదిలీ కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు తెలిపారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆర్. ఎల్లప్ప ఆధ్వర్యంలో గ్రామస్థులు మంగళవారం మల్దకల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పాల్వాయి నుంచి పావనం పల్లికి సుమారు 5 కిలోమీటర్ల దూరం ఉండటంతో ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వచ్చే ఎంపీటీసీ ఎన్నికల నాటికైనా పాల్వాయి గ్రామానికి చెందిన 140 ఓట్లను తిరిగి పాల్వాయి పరిధిలోని బూత్ నంబర్లు 180, 189, 190కు బదిలీ చేసి, గ్రామంలోనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ గౌడ్, పిల్లి వెంకటన్న, కె. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ వర్ల రామయ్యను కలిసిన తల్లాడ మండల టీడీపీ నాయకులు

- పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానం
- ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు నారా లోకేష్‌ను ఆహ్వానించేలా చర్చ
- టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సరికొండ శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో



తల్లాడ, ఆగస్టు 25 ప్రజా కలం న్యూస్

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన టీడీపీ సీనియర్ నాయకులు వర్ల రామయ్యను తల్లాడ మండల టీడీపీ నాయకులు మంగళవారం మంగళగిరిలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన వర్ల రామయ్యకు తల్లాడ మండల టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను శాసన మండలి వేదికగా ప్రస్తావిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. టీడీపీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం తల్లాడలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం గురించి వర్ల రామయ్యతో చర్చించారు. త్వరలో మరోసారి మంగళగిరి పార్టీ కార్యాలయానికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తల్లాడకు వచ్చేలా సమయం కేటాయించాల్సిందిగా కోరనున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్,తల్లాడ మండల టీడీపీ నాయకులు ధూపాటి భద్రరాజు, సరికొండ శ్రీనివాసరాజు,ముక్కు కృష్ణార్జున్,పెరిక కిట్టు, కొమ్మినేని సత్యనారాయణ, దుగ్గినేని వెంకటేశ్వర్లు, బొడ్డు రామకృష్ణ, చెన్నారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడలో సారంపల్లి మల్లారెడ్డి సంతాప సభ

తల్లాడ, ఆగస్టు 25 (ప్రజా కలం న్యూస్): తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో ఆగస్టు 24న మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంతాప సభ జరిగింది ముందుగా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణ కృష్ణయ్య నల్లమోతు మోహన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మృతి పార్టీకి రైతాంగ ఉద్యమానికి తీరని లోటని అన్నారు భారత రైతాంగ ఉద్యమంలో అనేక కీలక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించాలని పుస్తకాలను ప్రచురించి పార్లమెంట్ సభ్యులకు అ చదించి పార్లమెంటులో చర్చించాలని సూచనలు చేశారు అంతరాష్ట్ర నదీ జలాల విషయంలో విదేశీ వాణిజ్య ఒప్పందంలో కీలక నూనెలలో నష్టాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో పోరాడటానికి అలాగే అటవీ హక్కుల భూమి విషయంలో ఇళ్ల స్థలాలకు విషయంలో పేద పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి రైతు ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెప్పుకుంటున్న ప్రభుత్వాల్లో ఏ రైతులకు ఎంత ప్రయోజనం కలుగుతుందో లెక్కలతో సహా ఉదహరించిన మా మేధావి అని అన్నారు కల్లూరు మరియు పరిసర ప్రాంతాల్లో చెరుకు రైతులు జరిపిన పోరాటంలో తనదైన శైలిలో చెరుకు పంటపై రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా వివరించి ప్రతిపక్ష పార్టీలను సైతం తన వివరణతో ఒప్పించి పోరాటానికి మరింత ఊపును తెచ్చిన మహనీయుడు అని తన జీవితంలో 70 సంవత్సరాలు ప్రజా జీవితానికి అంకితమై పని చేశారని తన చివరి వరకు ఎర్రజెండా పక్షాన పేద పక్షాన పనిచేసి సాధారణ జీవితం గడపటం కుటుంబానికి పార్టీకి తీరని లోటు అని ఆయన పూర్తితో రైతాంగ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకోవటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ పులి వెంకట నరసయ్య కటికి వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు రాములు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో విస్తృతంగా వన మహోత్సవం

- మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఒక్కరోజే 70 వేల మొక్కలు నాటిన ప్రజలు, మహిళా సంఘాలు, ఎన్‌జీవోలు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు
- మొక్కలు నాటడం తో పాటు నీటి సంరక్షణ కార్యక్రమ పనులు
- జోగులాంబ, యాదాద్రి సర్కిల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాల రాంబాబు




మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 25: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటడంతో పాటు నీటి, మట్టి సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు జోగులాంబ, యాదాద్రి సర్కిల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాల రాంబాబు తెలిపారు.మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లి గ్రామంలో టీబీ ఆసుపత్రి మార్గం పక్కన నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కన్సర్వేటర్ రాంబాబు మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, పెర్కొలేషన్ ట్యాంకులు, మినీ పెర్కొలేషన్ ట్యాంకులు, చెక్‌డ్యామ్‌లు తదితర నీటి, మట్టి సంరక్షణ నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు నేల కోతను అరికట్టేందుకు ఈ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతో పాటు ఫారెస్ట్ కాంప్లెక్స్‌లోనూ భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ మున్సిపల్ ప్రాంతాల్లో కూడా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు.

అన్ని ప్రభుత్వ శాఖల సమిష్టి భాగస్వామ్యం

వన మహోత్సవం కేవలం అటవీ శాఖకు మాత్రమే పరిమితమైన కార్యక్రమం కాదని, అన్ని ప్రభుత్వ శాఖల సమిష్టి భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని కన్సర్వేటర్ రాంబాబు తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపాలిటీలు, పరిశ్రమల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు కూడా విస్తృతంగా భాగస్వాములవుతున్నాయని చెప్పారు. సాధారణంగా నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమాలకు అదనంగా ఈ ఏడాది భారీ స్థాయిలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తన పరిధిలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, ఇతర జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు.

ఉమ్మడి జిల్లాల్లో లక్షలాది మొక్కలు

మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్కరోజే దాదాపు 70 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు శివాల రాంబాబు తెలిపారు. ఇందులో అటవీ శాఖతో పాటు గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపాలిటీలు తమ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నాయని చెప్పారు. అదేవిధంగా గద్వాల జిల్లాలో సుమారు 32 వేల మొక్కలు, నారాయణపేట జిల్లాలో సుమారు 7 వేల మొక్కలు, వనపర్తి జిల్లాలో 15 వేలకుపైగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.

మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ కూడా ముఖ్యం

వన మహోత్సవ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని కన్సర్వేటర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలందరూ వన మహోత్సవంలో భాగస్వాములై మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇస్రా నాయక్, డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.డి. జకిరుద్దీన్, అటవీ శాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన, వెరిఫికేషన్ పూర్తి



తానూర్, ఆగస్టు 25(ప్రజా కలం): మండలంలోని వడ్గాన్, ఝరి (బి) గ్రామాల్లో మంగళవారం అధికారులు ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్, నిర్మాణ పనుల పరిశీలన చేపట్టారు. వడ్గాన్‌లో హౌసింగ్ ఏఈ మహేశ్ పనులను తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అలాగే ఝరి (బి) గ్రామంలో ఎంఈఓ నరేందర్, పంచాయతీ కార్యదర్శి జాదవ్ విక్రమ్ ఆధ్వర్యంలో మంజూరైన ఇళ్ల పరిశీలన, నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఝరి (బి) సర్పంచ్ కమలాబాయి - బాబన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గైక్వాడ్ సాయినాథ్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజారెడ్డికి కన్నీటి వీడ్కోలు.. అంతిమయాత్రలో సరిత తిరుపతయ్య

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతికి ఘన నివాళి
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 25, ప్రజా కలం: గద్వాల మండలం అనంతపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజారెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్పర్సన్ సరిత తిరుపతయ్య అనంతపురం గ్రామానికి చేరుకుని రాజారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జరిగిన రాజారెడ్డి అంతిమయాత్రలో సరిత తిరుపతయ్య పాల్గొని పాడె మోశారు. అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ.. రాజారెడ్డి మృతి అనంతపురం గ్రామానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. విషాద సమయంలో రాజారెడ్డి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా, మండల, పట్టణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే సండ్ర విమర్శలు

- 10 ఏళ్లలో చేయని అభివృద్ధి రెండున్నర ఏళ్లలో చేసిన ఘనత ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గార్లదే
- సిరిపురం మేజర్ లో రైతులందరికీ సాగర్ జలాలు అందిస్తాం
- విలేకరుల సమావేశంలో తల్లాడ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి



తల్లాడ /ఆగస్టు /25 ప్రజా కలం న్యూస్ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 10ఏళ్లలో జరగని అభివృద్ధి.. సత్తుపల్లి నియోజకవర్గంలో రెండున్నర సంవత్సరాలలోనే జరిగిందని, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే సండ్ర విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గోడుగునూరి లక్ష్మారెడ్డి గారు అన్నారు. మంగళవారం తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయలేదని తప్పుడు ప్రచారం చేయటం సరైనది కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో 10 ఏళ్ళు ఉండి ఎవరికి న్యాయం చేయలేదన్నారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు బీమా, ఆరోగ్యశ్రీ 19 లక్షలు పెంపు లాంటి మహోత్తర కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ రూపొందించారని అబద్ధాలు ఆడుతున్నారు సండ్ర అని 2004లోనే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే శంకుస్థాపన చేయటం జరిగిందని గుర్తు చేశారు. సాగర్ జలాలు ప్రతి రైతుకి అందిస్తామని అన్నారు. సిరిపురం మేజర్ కాలువకు మరమ్మత్తులు జరుగుతున్న నేపథ్యంలో కొంత ఆలస్యం అవుతుందని, మరో ఐదు రోజుల్లో సాగర్ జలాలు వస్తాయని అన్నారు. సాగర్ జలాలు ఇవ్వకపోతే ముట్టడి చేస్తామని చెబుతున్న మాజీ ఎమ్మెల్యే మీరు అధికారంలో ఉన్నప్పుడు ధర్నా చౌక్ లను ఎత్తేసారన్న సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పటికైనా అబద్ధాలు మాని, అభివృద్ధిని స్వాగతించాలని అన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని వాటిని గమనించి సహకరించాలని, లేని పక్షంలో ప్రజలే మరోసారి గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. అన్నారుగూడెంలో మేజర్ కాలువకు ఇరువైపుల ఉన్న ఎస్సీ కాలనీలకు కాలవన్నన్న సమయంలో వరద పోటెత్తి కాలనీలు మునిగిపోయే ప్రమాదం ఉన్నందున ఎస్సీ కాలనీలు దాటి రెండు కిలోమీటర్ల వరకు కూడా రిటైనింగ్ వాల్ ల నిర్మిస్తూ వరద పోటెత్తిన సమయంలో ప్రమాదం జరగకుండా ఎస్సీ కాలనీలకు శాశ్వత పరిష్కారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి కిషోర్, తల్లాడం వల్ల ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్, తెలగవరం,సర్పంచ్ కాకోజి, మంగాపురం ఉపసర్పంచ్ చింటూ, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాద్, మారెళ్ల మల్లికార్జునరావు,, కెవి,హెచ్ కృష్ణారెడ్డి, తల్లాడ మండల నాయకులు గణేశుల రవి,, తల్లాడ మండల నాయకులు ఋమ్మలపల్లి రమేష్, మండల నాయకులు గొడుగునూరి శ్రీనివాస్ రెడ్డి,ఓబీసీ సెల్ ఒక ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కుసుని వెంకటేశ్వర్లు కె.వి కోదూరు రాము, ఎస్సీ సెల్ నాయకులు ధర్మకోత్తు దశరథ నాయక్,ఎస్సీ సెల్ నాయకులు తాళ్ల వెంకటి, , మాజీ జెడ్పిటిసి కంచిపాగు వెంకటేశ్వరరావుమండల ముఖ్య నాయకులు సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొమ్మలరామారం మండలంలో 6539 మంది ఓటర్లకు సర్ నోటీసులు

బొమ్మలరామారం ,ఆగస్టు 25 (ప్రజా కలం)

మండలంలోని SIR ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 2002 సంవత్సరంలో ఉన్న ఓటర్ గుర్తింపు నమోదులో తప్పిదాలను గుర్తించి మండలంలోని వివిధ గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న 6,539 మందికి సంబంధించిన ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగిందని మండల ఇంచార్జ్ తహసిల్దార్,ఏఈఆర్ వో సునీల్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గ్రామాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఓటర్ల తప్పిదాలను




గుర్తిస్తూ సవరణ కు 28.08.2026 నుండి 19.09.2026 తేదీ వరకు వివిధ గ్రామ పంచాయతీలలో విచారణ జరుపుటకు వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు ప్రభుత్వం జారీచేసిన పదవ తరగతి ఉత్తీర్ణత ధ్రువపత్రం, పాన్ కార్డు, పాస్ పోర్ట్ లాంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన గుర్తింపు కార్డుల పేరులో తప్పుడు నమోదును సరిదిద్దుకోవచ్చని తెలిపారు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్ ప్రోగ్రాం లో భాగంగా ఓటర్లకు జారీచేసిన నోటీసులు మ్యాపింగ్ కు అందుబాటులో లేనివి మరియు పేరులల్లో తప్పుడు ఉన్న ఓటర్లకి జారీచేసిన నోటీసులు ఈ క్రింది విధంగా ఉన్నాయి తిమ్మాపురం 362 మంది ఓటర్లకు,బోటి మీది తండా 87, ప్యారారం 209, సోమాజిపల్లి 30, సోలిపేట 157,బోయిన్ పల్లి 100, చీకటి మామిడి 497, కంచల్ తండా 240,లక్ష్మీ తండా 273, గోవింద్ తండా 328, జలాల్ పూర్ 247,యావపూర్ 106, బండకాడిపల్లి 52, మునిరాబాద్ 58, తూముకుంట 171, రామలింగంపల్లి 201, పెద్ద పర్వతాపూర్ 138, రంగాపూర్ 113, బొమ్మలరామారం 443, కాజీపేట 127, మల్యాల 301, హాజీపూర్ 144, మసిరెడ్డిపల్లి 79, తిరుమలగిరి 118, నాగినేనిపల్లి 319, మైలారం 161, మైలారం కింది తండా 117,మేడిపల్లి 112,ఫకీర్ గూడెం 125,మర్యాల 428, చౌదర్ పల్లి మజీరా 365, చౌదర్ పల్లి 75, కేకే తండా 128, పిల్లి కుండ్ల తండా 189 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది

# మోడల్ స్కూల్ లో వన మహోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ప్రజా కలం : ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్లో మంగళవారం వనమహో త్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ తోట గాంధీ,




మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ జగ్జీవన్, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి కుటుంబ సభ్యుల పేరిట ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ తోట గాంధీ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని దత్తత తీసుకొని సంరక్షించాలని అన్నారు. మొక్కలను నాటడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఆల్తమాస్ జహంగీర్, ఉపాధ్యాయులు ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, బలవంతరావు, కౌన్సిలర్లు తిరుపతి, సిద్ది శ్రీధర్, దశరథం, చంద్రయ్య, కో ఆప్షన్ సభ్యులు పప్పు వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, రఫీక్, తమ్మల శ్యాంసుందర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్

## - మీసాన్ పల్లి రైతు వేదిక వద్ద ఘనంగా వన మహోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ప్రజా కలం : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మీసాన్ పల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పచ్చదనం పెంపుదల, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒకరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. సకాలంలో వర్షాలు కురవాలంటే మొక్కలే కీలకమని ఆయన సూచించారు. పచ్చదనంతో కూడిన అడవులు ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉంటే అక్కడ విరివిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోండ్ల మైసయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎంపీడీవో తాహెరా బేగం, తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఏఎంసీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి, మండల వ్యవసాయ అధికారిని శోభ, ఈజీఎస్ ఏపీవో వినోద్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.




# కామ్రేడ్ మల్లారెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

నాగర్ కర్నూల్ ఆగస్టు 25 ప్రజా కలం (ప్రతినిధి): వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకులు, కిసాన్ సభ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అకాల మరణం వ్యవసాయ కార్మికులు, రైతాంగ ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం కొల్లాపూర్ మండల కార్యదర్శి బి. శివవర్మ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శివవర్మ మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిరాడంబర జీవితాన్ని గడిపిన మల్లారెడ్డి కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి పనిచేశారని అన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై నిరంతరం పనిచేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం



అనేక ప్రతిపాదనలు చేశారని తెలిపారు. కౌలు రైతులు, పేద రైతుల సమస్యలపై అనేక పోరాటాలకు రూపకల్పన చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులు, దళితులు, అణగారిన వర్గాల సమస్యలతో పాటు గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులోని లోపాలపై మల్లారెడ్డి నిరంతరం గళమెత్తారని గుర్తుచేశారు. కొల్లాపూర్ ప్రాంతంలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఆయన అనేక పోరాటాల్లో పాల్గొన్నారని అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే మల్లారెడ్డికి నిజమైన నివాళి అని, ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం పనిచేస్తామని శివవర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ కార్యదర్శి ఎం.డి. సలీం, మండల కమిటీ సభ్యులు రామకృష్ణ, బత్తిని రాజు, శంకర్, బాలు నాయక్, శ్రీనివాసులు, సాయికుమార్, కార్తీక్, సంజీవ్, పవన్‌కుమార్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

## - అడ్వైజరీ కమిటీ ఆమోదం

నాగర్‌కర్నూల్ ఆగస్టు 25 (ప్రజా కలం): జవహర్ నవోదయ విద్యాలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అడ్వైజరీ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు కలెక్టరేట్‌లో జవహర్ నవోదయ అడ్వైజరీ కమిటీ సమావేశం కలెక్టర్, కమిటీ చైర్మన్ హేమంత్ కేశవ్ పాటీల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, పాఠశాలలోని మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 561 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని బోధన బోధనేతర విభాగాల్లో 44 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని అధికారులు వివరించారు. విద్యాలయానికి అవసరమైన అప్రోచ్ రోడ్డు అంతర్గత రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాంకేతిక విద్యకు అనుగుణంగా విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు 20 కంప్యూటర్లు అవసరమని ప్రిన్సిపల్ పూర్ణిమ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. విద్యాలయానికి




అవసరమైన అన్ని మౌలిక వసతులపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి అడ్వైజరీ కమిటీ ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆమోదం పొందిన ప్రతిపాదనల మేరకు జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని విద్యార్థులకు విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పీఎం శ్రీ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విజ్ఞాన జ్యోతి తదితర కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ రేవంత్ చంద్ర వైస్ ప్రిన్సిపాల్ సుధారాణి ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# తల్లాడలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

## - హాజరై మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు




తల్లాడ, ఆగస్టు 25 (ప్రజా కలం న్యూస్): తల్లాడ పట్టణంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా, ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి, ఎంపీవో ఉ ఈఓ

శ్రీ హరి కృష్ణ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటుతున్నామని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు మాట్లాడుతూ.. వనమహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, వాటిని సంరక్షించే ఉద్యమంగా కొనసాగించాలని సూచించారు. ప్రజ లు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే తల్లాడ మండలాన్ని మరింత పచ్చదనంతో నింపవచ్చని తెలిపారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతకు చెట్లు, అడవులు ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని కోరారు. వనమహోత్సవం ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు. ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతుల్యతతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. వనమహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. ఈఓ ఉ ఎంపీవో శ్రీ హరి కృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛ మరియు పచ్చని తల్లాడ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరినారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఏపీవో కోటయ్య,జెఈ అరుంధతి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువుకు చేయూత.. బూట్ల పంపిణీ

## దాసరిపల్లి సర్పంచ్ బి. వెంకటేష్



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 25, ప్రజా కలం: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని దాసరిపల్లి గ్రామంలో మంగళవారం విద్యార్థులకు గ్రామ సర్పంచ్ బి. వెంకటేష్ బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బి. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పంపిణీ చేసిన బూట్లను ప్రతిరోజూ పాఠశాలకు ధరించి రావాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ తరఫున తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన మధ్యాహ్న భోజనం పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి పాఠశాల సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీపీ ఓ రంగన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, దాసరిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడపిల్ల అంటే భారం కాదు..

# భవిష్యత్తుకు బలం



సత్యం ప్రజా కలం గద్వాల ప్రతినిధి:
భారతదేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు వందనం..
ఆడపిల్లగా పుట్టిందని తక్కువగా చూడొద్దు..
ఆమె ఓ ఇంటి దీపం మాత్రమే కాదు,
దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి.
ఆడపిల్లను గౌరవించండి..
ఆమెకు మంచి విద్య అందించండి..
తన కాళ్లపై తాను నిలబడేలా ప్రోత్సహించండి..
జీవితంలో ఏ సమస్య వచ్చినా ఎదుర్కొనే ధైర్యాన్ని ఇవ్వండి.
చిన్న వయసులోనే పెళ్లి చేసి
ఆమె కలలకు సంకెళ్లు వేయకండి..
బాల్యాన్ని, చదువును దూరం చేయకండి..
ఆమె గొంతును నొక్కకండి..
ఆమె కలలకు రెక్కలు ఇవ్వండి.
ఆడపిల్ల చదివితే ఒక కుటుంబం ఎదుగుతుంది..
ఆడపిల్ల ఎదిగితే సమాజం ఎదుగుతుంది..
ఆడపిల్లకు అవకాశం ఇస్తే
దేశమే అభివృద్ధి చెందుతుంది.
ప్రతి తల్లిదండ్రులకు ఒక్కటే విజ్ఞప్తి..
ఆడపిల్లను భారంగా కాదు..
భవిష్యత్తుకు బలంగా చూడండి.
చదివించండి.. ఎదిగించండి..
ఆమె జీవితానికి ధైర్యంగా అండగా నిలవండి.

# గౌడ సంఘం మండలాధ్యక్షుడిగా మత్తమాల ప్రశాంత్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మంగళవారం గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు సాయ గౌడ్ అధ్యక్షతన నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ మూడు సంవత్సరాల కాల పరిమితితో పనిచేస్తుంది. ఎల్లారెడ్డి మండల గౌడ సంఘం అధ్యక్షునిగా ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రఘువీర్ గౌడ్, ముఖ్య కార్యదర్శిగా ఉష గౌడ్, సహాయక కార్యదర్శిగా నారా గౌడ్, ముఖ్య సలహాదారుడిగా జగన్ గౌడ్ లు ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు కిరణ్ గౌడ్, జీవన్ గౌడ్, సాయిబాబా గౌడ్, ఈశ్వర్ గౌడ్, కాశాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, బాలరాజు గౌడ్, మండలంలోని ఆయా గ్రామాల గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఆళ్లపల్లి మండలంలో ఘనంగా వన మహోత్సవం

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత

ఆళ్లపల్లి, ఆగస్టు 25 (ప్రజాకలం) ఆళ్లపల్లి మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఆవరణంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో పలు రకాల మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాసం సుస్మిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కేవలం మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, నాటిన ప్రతి మొక్కను క్రమం తప్పకుండా సంరక్షించి, నీరు పోసి, వాటి పెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో, ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో, కాలుష్యాన్ని తగ్గించడంలో, నేల కోతను నివారించడంలో ఎంతో ఉపయోగపడతాయని ఆమె వివరించారు. చెట్లు, మొక్కల వల్ల మనుషులతో పాటు పక్షులు, జంతువులకు కూడా ఆవాసం, ఆహారం లభిస్తాయని తెలిపారు. వర్షపాతం పెరగడానికి, భూగర్భ జలాల పరిరక్షణకు కూడా పచ్చదనం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సర్పంచ్ వాసం సుస్మిత పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వన సంరక్షణలో భాగస్వాములు కావాలని, ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలను నాటి వాటిని కుటుంబ సభ్యుల మాదిరిగా సంరక్షించాలని సూచించారు. మొక్కను నాటడం మన బాధ్యత అయితే.. అది చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించడం మన కర్తవ్యం అని ఆమె పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాస్ శ్రీకాంత్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నులకతాటి శ్రీను, రాయిపాడు సర్పంచ్ ఎర్రయ్య, భరత్, ప్రశాంత్, రాజు, రవి,నాగరాజు,మంగ,గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.









# విద్యార్థులు పట్టుదలతో చదివి గౌరవప్రదమైన హోదాలో ఉండాలి

## - జిడిసి ఫ్రెషర్స్ పార్టీ వేడుకల్లో సిఐ రాజిరెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ప్రజా కలం :

విద్యార్థులు పట్టుదలతో చదివి సమాజంలో గౌరవ ప్రదమైన హోదాలో ఉండాలని, అప్పుడే వారి తల్లిదండ్రులకు, విద్య బోధించిన ఉపాధ్యాయులకు సరైన గుర్తింపు లభిస్తుందని ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ దొరవారి రాజిరెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ చదివితే ఉన్నత స్థానాలకు ఎదగడం ఖాయమన్నారు. అనంతరం కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ అయిన మంచిర్యాల విద్యాసాగర్ మాట్లాడుతూ కళాశాల ఏర్పడిన సమయంలో చాలా తక్కువ విద్యార్థులు ఉండేవారని, ఇప్పుడు అధిక సంఖ్యలో విద్యార్థులు ఉండడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్తులో వారు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడి ఎల్లారెడ్డి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చంద్రకాంత్, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య, టి ఎస్ కే సి సమన్వయకర్త శివకుమార్, శశిధర్,నాగనిక, ఎస్.చంద్రకాంత్, జి.రాణి,డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ గోదావరి, రాజు,సురేష్ రెడ్డి, సంగీత, స్వప్న,మహమూద్, నరేష్, లక్ష్మణ్, పవన్,వరుణ్, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 27న సర్ పై గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి - ఆర్డీవో ప్రభాకర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ప్రజా కలం : ఈనెల 27వ తేదీన ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్ పై వార్డు గ్రామసభలు నిర్వహించాలని ఆర్డీవో ప్రభాకర్ ఆదేశించారు.



ఈ సభలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉన్న అందరి పేర్లను బిఎల్ఓ బహిరంగంగా చదివి వినిపిస్తారని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కాని భారత పౌరులను గుర్తించడం, 01.10. 2026 నాటికి 18 ఏళ్లు నిండే వారు ఫారం-6, డిక్లరేషన్ ఫారం తో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓటరు జాబితాలో తప్పులుంటే ఫారం-8తో సవరణకు దరఖాస్తు చేసుకోవాలని, అనర్హుల పేర్లు ఉంటే అదే నియోజకవర్గ ఓటరు ఫారం-7 తో అభ్యంతరం తెలుపాలన్నారు. క్లెయిములు, అభ్యంతరాల కాలంలో ఎన్నికల సంఘం సూచించిన పత్రాలపై చర్చ ఉంటుందని, అలాగే ఎస్ ఐ ఆర్ కు సంబంధించిన ఇతర అంశాలు కూడా సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఓటర్లందరూ గ్రామ వార్డు సభలో పాల్గొని తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని ఆయన సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: కమ్మర్‌పల్లిలో ఘనంగా వన మహోత్సవం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 25:

పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని అధికారులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని అటవీ రేంజ్ పరిధిలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ వనిత, కమ్మర్‌పల్లి ఎస్సై సిహెచ్. సతీష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు అటవీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మొక్కల పెంపకంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక, అశోక్, ఇన్‌చార్జి ఎంపీడీవో సదాశివ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# నిజామాబాద్‌లో 31న 'పాంచజన్య సంకల్ప సభ'.. పోస్టర్లు ఆవిష్కరించిన డాక్టర్ రఘు




నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 25:

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 31న నిర్వహించనున్న 'పాంచజన్య సంకల్ప సభ' పోస్టర్లను తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి, సభ పర్యవేక్షకులు డాక్టర్ రఘు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ మైదానంలో ఆగస్టు 31న మధ్యాహ్నం 3 గంటలకు ఈ భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. పార్టీని స్థాపించిన తర్వాత కవిత నిజామాబాద్‌కు రావడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. వాస్తవానికి ఈ సభను ఆగస్టు 26న నిర్వహించాల్సి ఉందని, అయితే మిలాద్-ఉన్-నబి పండుగను పురస్కరించుకుని ఈ నెల 31కి వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. నిజామాబాద్ లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని, తొలిసారి వస్తున్న కవితను ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో మీలాద్ ఉన్ నభి ర్యాలీకి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## - ర్యాలీ మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)ఆగస్టు 25:

బుధవారం నిజామాబాద్ నగరంలో నిర్వహించనున్న ర్యాలీ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., గారు మంగళవారం ర్యాలీ నిర్వహించ నున్న ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ర్యాలీ సజావుగా , ప్రశాంత వాతావరణంలో నిర్వహించేం దుకు చేపట్టాల్సిన భద్రతా , ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ర్యాలీ ప్రారంభమయ్యే ప్రదేశం , ర్యాలీ కొనసాగే మార్గం , ముగింపు ప్రదేశాలను పరిశీలించి , ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లు , ట్రాఫిక్ మళ్లింపులు , పార్కింగ్ , ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ర్యాలీ మార్గంలో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని , ట్రాఫిక్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట్ల వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని సూచించారు.

ర్యాలీ నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలి.

ఈ సందర్భంగా ర్యాలీ నిర్వాహకులకు కూడా పోలీస్ కమిషనర్ పలు ముఖ్యమైన సూచనలు చేశారు. పోలీసు శాఖకు ముందుగా తెలియజేసిన మార్గంలోనే ర్యాలీ నిర్వహించాలని , అనుమతించిన సమయం మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ర్యాలీ కారణంగా సాధారణ ప్రజలకు , అత్యవసర సేవల వాహనాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు సహకరించాలని సూచించారు.

ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలని , రెచ్చగొట్టే నినాదాలు , వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా ప్రశాంతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బందికి నిర్వాహకులు పూర్తిస్థాయిలో సహకరించాలని , పోలీసుల సూచనలను పాటిస్తూ ర్యాలీని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.

పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

ర్యాలీ సందర్భంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతాల్లో ముందుగానే చేరుకుని విధుల్లో అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు. ర్యాలీ మార్గంలో ట్రాఫిక్ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాల రాకపోకలను మళ్లించాలని సూచించారు. అలాగే మహిళలు, వృద్ధులు, చిన్నారులు మరియు సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

ర్యాలీ కారణంగా నగరంలో సాధారణ ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ర్యాలీ మార్గంలో వాహనదారులు పోలీసుల సూచనలను పాటించాలని , ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు సహకరించాలని కోరారు.

బుధవారం జరిగే ర్యాలీ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి ,టౌన్ సిఐ శ్రీనివాసరాజ్ , సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ ,టౌన్ వన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి , టూ టౌన్ ఎస్ఐ యాదగిరి , 5 టౌన్ ఎస్సై సునీల్ , షోయబ్ రజ (అధ్యక్షులు) , అఖిల్ రషీద్ రజ్వి (కన్వీనర్) , మెంబెర్స్ ఆఫీస్ రఫిక్,మదర్ రజా ,అబ్బు బాయ్,ఆఫీస్ మస్తాన్ రజ్వి ,మౌలానా షాహిద్ రజ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ముంబైలో జంతర్ మంతర్ ఐరన్ లేడీ నేహాతో ముఖాముఖి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 25:

నేహా బోరా ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) జాతీయ అధ్యక్షురాలు. వీరు ఢిల్లీ జంతర్ మంతర్లో జరిగిన దేశ చారిత్రాత్మక ఆందోళనలో అగ్రభాగాన ఉన్న, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లాగుకొచ్చిన ఐరాన్ లేడీ. సోమవారం వైబిసి హాల్లో "ముంబై విత్ జెన్-జీ రైజింగ్" టైటిల్ తో జరిగిన మహోత్సవం యావత్ యువతరంతో కిక్కిరిసిపోయింది. గ్రాండ్ సక్సెస్ ఐంది. ఐతే మంగళవారం దాదర్లోని సర్వ శ్రమిక్ సంఘ్ నాయకులు కామ్రేడ్ ఉదయ్ భట్, విజయ్ కులకర్ణి ఐసా నేత్రి నేహాతో మీడియా, ప్రఖ్యాత





మేధావులతో సమావేశం ఏర్పాటు చేశారు. అందులో మహాత్మా గాంధీ మనువడు తుషార్ గాంధీ, భారత ముస్లిం మేధావి ఫిరోజ్ మిఠిబోర్వాల, గాయకులు సలీం సాబువాల, సిద్ధేష్ కదం, సౌమ్య కోర్డే, ఎడిటర్ సుమిత్ మిశ్రా, జర్నలిస్టులైన గన్నారపు శంకర్, మూలనివాసి మాలజీ లతో సమావేశం జరిగింది. ఇందులో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వపు తీరు, అభిజిత్ దీప్కే -విద్యార్థి సంఘాల సమన్వయం, ఎన్నికలు- ఇవిఎం మెషిన్, ఎస్.ఐ.ఆర్, గోది మీడియా, బ్రాహ్మణిజం, నేటి జెన్- ఆల్ఫా ఉద్యమం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చ సాగింది. కామ్రేడ్ నేహా పై అన్ని అంశాలపై స్పష్టమైన "కులవర్గ దృక్పథం" తో విశ్లేషించారు. సమాధానం ఇచ్చారు. తమందరం వ్యవస్థ మార్పు కోసం కల్సికట్టుగా ఉద్యమిద్దాం అంటూ చర్చగోష్ఠి ముగిసింది.



# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

## దళిత సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లూరు రాజారాం పిలుపు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 25:

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను నేటి తరం ఆచరణలో పెట్టాలని మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లూరు రాజారాం పిలుపునిచ్చారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ రిజర్వేషన్ల పితామహుడు బి.పి. మండల్ 108వ జయంతి, తెలంగాణ వైతాళికుడు, ఉద్యమకారుడు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే సురవరం ప్రతాపరెడ్డి 73వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లూరు రాజారాం మాట్లాడుతూ, అణగారిన వర్గాల సామాజిక న్యాయం, సమానత్వం కోసం మహనీయులు చేసిన పోరాటాలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. వారు చూపిన మార్గంలోనే నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న, సిఎచ్ గంగాధర్, జర్నలిస్టులు సామ్రాట్ అశోక్, మామిడి రాజు, దళిత సంక్షేమ సంఘం నాయకులు జాంబవ చమార్, యమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఆగస్టు 25:

జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల గారికి నిజామాబాద్‌లో ఘన స్వాగతం లభించింది మంగళవారం నాడు అధికారిక పర్యటన నిమిత్తం నగరంలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ హెలిప్యాడ్‌కు చేరుకున్న గవర్నర్‌కు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. గారు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా



కలిశారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ తరఫున గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" (మాదకద్రవ్యాల రహిత భారత్) అవగాహన సదస్సులో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మంగళవారం నిజామాబాద్ జిల్లాలో గవర్నర్ శివప్రతాప్ - యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ, విద్య, క్రీడలు, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ పోలీసులు తీసుకుంటున్న 'ఈగిల్' చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, స్థానిక ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా ఇన్-చార్జ్ కలెక్టర్ భవేష్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గవర్నర్ పర్యటనను పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నేతృత్వంలో నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు (బందోబస్తు) నిర్వహించారు.

# భూముల పునఃసర్వే పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మల్వీయ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 25:

మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న భూముల పునఃసర్వే (రీ-సర్వే) పనులను సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మల్వీయ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దమ్మన్నపేట్ రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పర్యవేక్షించి, పనుల నిర్వహణ తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమ్మర్‌పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 386, హస కొత్తూర్ పరిధిలోని సర్వే నంబరు 574, బషీరాబాద్‌లోని సర్వే నంబరు 684లలో ఉన్న వ్యవసాయేతర భూములను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డులను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. పునఃసర్వే ద్వారా భూముల వివరాలు మరింత స్పష్టంగా, కచ్చితంగా నమోదయ్యేలా రెవెన్యూ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి తాసిల్దార్ ఎం. నరేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) శరత్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖండాంతరాల్లో ఒగ్గు కథ వైభవం

## - అమెరికా వేదికపై తెలంగాణ జానపద కళా ప్రదర్శన
## - మిద్దె పరుశరాములు, వినీత్‌కు ఘన సన్మానం.



**వేములవాడ, ఆగస్టు 25 (ప్రజాకలం ప్రతినిధి) :** తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గు కథను అమెరికాలోని ఓక్లాండ్ వేదికపై అద్భుతంగా ప్రదర్శించి స్వగ్రామానికి తిరిగొచ్చిన కళాకారులు మిద్దె పరుశరాములు, వినీత్‌లను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

**తరతరాలుగా కళకు సేవ..**

ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ.. ఒగ్గు కళారంగానికి మిద్దె రాములు కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తరతరాలుగా ఒగ్గు కళను కాపాడుకుంటూ తెలంగాణ జానపద సంస్కృతిని ఖండాంతరాలకు చాటిచెప్పడం అభినందనీయమన్నారు. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి జన్మించిన హనుమాజీపేటలోనే ఒగ్గు కథా సామ్రాట్ మిద్దె రాములు జన్మించడం విశేషమని పేర్కొన్నారు. తన కళతో ఒగ్గు కథకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు.

**మూడో తరానికి వారసుడు..**

మిద్దె రాములు వారసత్వాన్ని అందిపుచ్చుకుని ఆయన మనవడు వినీత్ మూడో తరానికి ప్రతినిధిగా ఒగ్గు కళలో రాణించడం గర్వకారణమని పుల్కం రాజు అన్నారు. అమెరికా వేదికపై తెలంగాణ మట్టి వాసనను, జానపద కళా వైభవాన్ని ప్రదర్శించి వేములవాడ ప్రాంత కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మిద్దె రాములు కుటుంబ వారసులు కళారంగంలో మరిన్ని శిఖరాలు అధిరోహించి ప్రాంతానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తుం మధు, కౌన్సిలర్లు, ఎలా శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, సిరిగిరి శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి నాగుల రవి, నాగుల విష్ణు ప్రసాద్, సయ్యద్ సాబీర్, అక్కనపల్లి నరేష్,కాసారపు తిరుపతి, అత్తాహుర్ రహమాన్, బోడ్డు లక్ష్మణ్ కళాభిమానులు పాల్గొని కళాకారులను అభినందించారు.



## మిలాద్ ఉన్ నబీ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

వేములవాడ, ఆగస్టు 25 ( ప్రజా కలం ప్రతినిధి ) :

మిలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని వేములవాడ డీఎస్పీ ఏ. శ్రీనివాసులు సూచించారు. పండుగ సందర్భంగా వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులతో మంగళవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు,డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. వీరప్రసాద్, ఎస్సై రాహుల్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోదరభావంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని సూచించారు,పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు,మత పెద్దలు, ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

# ప్రపంచస్థాయిలో 'బ్రాండ్ తెలంగాణ'

## - పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. సీఎస్ సంజయ్ జాజు.




రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 25 ( ప్రజా కలం ప్రతినిధి) : తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్ది 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధితోపాటు నీట్--పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు, వర్షాభావ పరిస్థితులపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు,రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. యాదాద్రి, భద్రాచలం, బాసర, వరంగల్, ఆలంపూర్, కీసరగుట్ట, మెదక్, నల్గొండ, పోచంపల్లి, కరీంనగర్, చార్మినార్, గోల్కొండ, మేడిగడ్డ, నాగార్జునసాగర్ తదితర ప్రాంతాలతోపాటు బౌద్ధ సర్క్యూట్‌లను సమగ్ర పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని సూచించారు,పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం, సూచిక బోర్డులు తదితర మౌలిక వసతులను మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి స్పష్టమైన కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి నిర్దేశించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలిపారు, స్థానిక కళలు, హస్తకళలు, ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యం ఇస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎస్ సూచించారు. హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలన్నారు. తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వం, కళలు, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా 'బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని తెలిపారు,ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెంటిలేషన్ తదితర సదుపాయాలను ముందుగానే పరిశీలించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితరాలను అనుమతించవద్దని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించారు, రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని సీఎస్ తెలిపారు. సెప్టెంబరు చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని, గత వానాకాలంలో 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీవీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, మిషన్ భగీరథ, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న బడిని మరువని సయ్యద్ సాబీర్.. మూడు భవనాలకు రంగులేసి ఆదర్శం

వేములవాడ, ఆగస్టు 25 ( ప్రజా కలం ప్రతినిధి) : తాను విద్యాభ్యాసం చేసిన పాఠశాల అభివృద్ధికి తన వంతు చేయూతనందిస్తూ సయ్యద్ సాబీర్ ఆదర్శంగా నిలిచారు, తిప్పాపురం ఎంపీపీఎస్ పాఠశాలలోని మూడు భవనాలకు దాతల సహకారంతో రంగులు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో దాతలు ప్రొఫెసర్ సుజాత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ సాబీర్‌ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్,







పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పాఠశాల భవనాలకు రంగులు వేయించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సయ్యద్ సాబీర్ ముందుకొచ్చి సేవ చేయడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు,విద్యాసంస్థల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు మరింతగా సహకరించాలని కోరారు, అనంతరం సయ్యద్ సాబీర్ మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, తాను విద్యాభ్యాసం చేసిన బడికి తిరిగి సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాలనే ఉద్దేశంతో మూడు భవనాలకు రంగులు వేయించినట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు,ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన 7వ వార్డు కౌన్సిలర్ ఎల్లా శ్రీనివాస్, 8వ వార్డు కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్‌కు సయ్యద్ సాబీర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ స్వప్న, జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉపాధ్యాయులు అమరేశ్వరి, పద్మ, వనిత, సామాజికవాది సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రవీందర్‌గౌడ్, ఏ. రహమాన్, హైమద్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## బోనాల జాతరలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్

కూకట్ పల్లి, ఆగస్టు 25, ప్రజా కలం ప్రతినిధి:

మంగళవారం మధ్యాహ్నం కైతలాపూర్ లో గల శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవస్థానం బోనాల జాతర సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలకు దేవస్థానము కమిటీ నాయకులు పిల్లి మహేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మరెడి ప్రేమ కుమార్.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఆయనను దేవస్థానం కమిటీ సభ్యులు పూలదండలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పోలెబోయిన శ్రీనివాస్, దేవస్థానం కమిటీ సభ్యులు పిల్లి శ్రీశైలం, పిల్లి జితేష్ , పిల్లి బాబు, పిల్లి మల్లేష్ , కుమార్, నాగరాజ్ యాదవ్ (నిజాంపేట్), పొన్నబోయిన లక్ష్మణ్, మంగలి బాలరాజ్, పిల్లి వంశీకృష్ణ, పిల్లి రాజశేఖర్, కె శివకృష్ణ, ఎం నాగరాజు, వై ఎస్ సుందర్, బి హరికృష్ణ, బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ



గజ్వేల్, ఆగస్టు 25 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సంగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కొలిచెలిమి భవాని కరుణాకర్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచెలిమి స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు,ఉపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామ పెద్దలు వాజిద్, అల్తాఫ్, మోసిన్, ఇక్బాల్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలిచెలిమి భవాని కరుణాకర్ మాట్లాడుతూ.. ప్రాథమిక విద్య దశలోనే విద్యార్థులు మంచి నడవడిక,క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి,పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కప్పర ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



గజ్వేల్:25ఆగస్టు 2026( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు గజ్వేల్‌లోని ప్రజ్ఞా గార్డెన్‌లో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరై కప్పర ప్రసాద్ రావును శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా కప్పర ప్రసాద్ రావు అనేక సేవలు అందించారని కొనియాడారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందుండాలని సూచించారు.భవిష్యత్‌లో ప్రజలకు సేవ చేసేందుకు మరిన్ని మంచి అవకాశాలు వస్తాయని ఆకాంక్షించారు. గజ్వేల్ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తే వారి ఆశీర్వాదాలు తప్పక లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,ములుగు మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా,మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పుంటి శ్రీనివాస్,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య,జిల్లా ఉపాధ్యక్షులు భూపతి,గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు శేఖర్ గుప్తా, కార్యదర్శి ఎల్లంరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ చారి,రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వనమహోత్సవం.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 25.

ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌల్తాబాద్‌లోఎన్‌ఎస్‌ఎస్, వీబీజీ రామ్‌జీ సంయుక్త ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మధు శ్రీవాస్తవ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎం. మంగ్త, ఎం. సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ అనురాధ రమేష్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, ఎంపీడీఓ అఫ్జల్, ఏపీవో రాజు, ఫారెస్ట్ ఆఫీసర్ వేణు, సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.



## పేద విద్యార్థులకు అండగా నిలవాలి

### : ఎం ఈ ఓ రవిందర్ రాజు

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణి

కూకట్ పల్లి, ఆగస్టు 25, ప్రజా కలం ప్రతినిధి:

యూత్ ఫర్ సేవా అనే సాఫ్ట్వేర్ సంస్థ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో కూకట్ పల్లి మండల విద్యాధికారి రవీందర్ రాజు ఆధ్వర్యంలో సుమారు 400 విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్బంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కి చెందిన విద్యార్థులకు చేయితనందించడం అభినందనీయమన్నారు. యూత్ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండి పేద విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన కోరారు. స్వచ్ఛంద సంస్థలు అందించే సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, సాఫ్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ కట్టడి చేయడంలో మీడియా పాత్ర కీలకం

- ప్రజలందరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ ను సమర్థంగా కట్టడి చేయగలం
- నషా ముక్త్ భారత్ అభియాన్‌పై 'వార్త' మీడియా వర్క్‌షాప్ ను ప్రారంభించిన
- మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి
- ఈగల్ ఫోర్స్ పోలీస్ సూపరింటెండెంట్ రావుల గిరిధర్ (ఐపీఎస్)
-పీఐబీ- హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్




మహేశ్వరం, ఆగస్టు 25, (ప్రజా కలం)

డ్రగ్స్ కట్టడి చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి అన్నారు. పత్రికా సమాచార కార్యాలయం- హైదరాబాద్ ఆధ్వర్యంలో మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబీఏ)' కార్యక్రమంపై రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మీడియా ప్రతినిధులకు 'వార్త' మీడియా వర్క్‌షాప్‌ను ఈ రోజు నిర్వహించారు.

మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి (ఐపీఎస్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈగల్ ఫోర్స్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ రావుల గిరిధర్ (ఐపీఎస్), పీఐబీ- హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, మహేశ్వరం ఎంపీడీవో శ్రీమతి ఎన్. శారదమ్మ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి (ఐపీఎస్) మాట్లాడుతూ.. "డ్రగ్స్ భూతాన్ని ఎదుర్కొనేందుకు చట్టపరమైన ఆంక్షలు మాత్రమే సరిపోవు.. ప్రజలందరి భాగస్వామ్యంతోనే దాన్ని సమర్థంగా కట్టడి చేయగలం" అన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, సంబంధిత కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా.. ఎస్ఐడీ, ఆక్టోపస్, సీఐఎస్ఎల్, ఈగల్ ఫోర్సుల వంటి బలమైన ప్రత్యేక బలగాలతోపాటు స్థానిక పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మాదకద్రవ్య నివారణ చర్యలు ఇళ్లలోనే, బడుల్లోనే మొదలుకావాలన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, సహచరులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సకాలంలో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా డ్రగ్స్ ముప్పును సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను కాపాడుకోవడాన్ని శాంతిభద్రతల అంశంగా మాత్రమే చూడలేమన్నారు. వారి ఆరోగ్యాన్నీ, నైపుణ్యాన్నీ, సామర్థ్యాన్నీ పెంపొందించడంలోనూ ఇది అత్యావశ్యకమన్నారు. మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాలు.. నేడు దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారాయని శ్రీ కె. నారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. మాదకద్రవ్య రహిత భారత్ నిర్మాణం దిశగా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ధ్రువీకృత సమాచారాన్ని ప్రసారం చేయాలనీ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను చెప్పాలనీ, డ్రగ్స్ బారిన పడకుండా యువతను ముందస్తుగానే జాగరూకులను చేయాలనీ, కౌన్సెలింగ్ - పునరావాస సేవలపై ప్రజలకు తగిన సమాచారాన్ని అందించాలనీ మీడియా సిబ్బందిని ఆయన కోరారు. మాదకద్రవ్యాలను అరికట్టే దిశగా సమన్విత చర్యలను వివరించిన ఈగల్ ఫోర్స్ ఎస్పీ 'నషా ముక్త్ భారత్ అభియాన్'పై అవగాహన సదస్సులో తెలంగాణ ఈగల్ ఫోర్స్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రావుల గిరిధర్ (ఐపీఎస్) మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ సమస్య స్థాయిని దాటి.. నేడు తీవ్రమైన సామాజిక, శాంతిభద్రతల, జాతీయ భద్రతా సవాలుగా పరిణమించిందన్నారు. ఈ ముప్పును ఎదుర్కొనే దిశగా సంబంధిత భాగస్వామ్య పక్షాలన్నీ సమన్వయంతో కృషి చేయాలన్నారు. జనవరి నుంచి తెలంగాణలో దాదాపు 8 వేల కేజీల గంజాయిని ఈగల్ ఫోర్స్ సీజ్ చేసిందని ఆయన తెలిపారు. దాదాపు 22 రకాల శిక్షణ కార్యక్రమాల ద్వారా 30 వేల మందికి పైగా పోలీసు సిబ్బందికీ, ఇతర శాఖల అధికారులకూ శిక్షణ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ సమన్విత చర్యల్లో మీడియా సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదని శ్రీ రావుల గిరిధర్ అన్నారు. బాధ్యతాయుతమైన, సున్నితత్వంతో కూడిన రిపోర్టింగ్ ద్వారా.. యువతలో అవగాహనను పెంపొందించవచ్చనీ, తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చనీ, పునరావాస చర్యలను ప్రోత్సహించవచ్చనీ హాపేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసులను నివేదించేటప్పుడు కచ్చితత్వాన్నీ, సున్నితత్వాన్నీ దృష్టిలో పెట్టుకోవాలని మీడియా సిబ్బందిని కోరారు. ముఖ్యంగా మైనర్ల వివరాలను గోప్యంగా ఉంచాలనీ, మాదకద్రవ్యాల బారిన పడ్డవారి వ్యక్తిగత వివరాలను అనవసరంగా బహిర్గతం చేయొద్దనీ సూచించారు. నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనలో.. పోలీసులు - మీడియా మధ్య బలమైన సమన్వయం, జాగరూకతతో కూడిన ప్రజల భాగస్వామ్యం అత్యావశ్యకమని ఆయన వ్యాఖ్యానించారు. పీఐబీ- హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ ప్రారంభోపన్యాసం చేశారు. "డ్రగ్స్ ముప్పు ఇకపై వ్యక్తిగత సమస్యో, కుటుంబ సమస్యో కాదనీ, నేడు ఇదొక తీవ్రమైన సామాజిక,హాశాంతిభద్రతల, జాతీయ భద్రతా సవాలుగా పరిణమించింది" అని ఆయన అన్నారు.

'వార్త' వర్క్‌షాప్ ద్వారా.. కచ్చితమైన సమాచారమూ, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ విధానాలతో జర్నలిస్టులను సన్నద్ధులను చేయడమే పీఐబీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తద్వారా వారు నషా ముక్త్ భారత్ అభియాన్‌కు అర్థవంతంగా దోహదపడి, మాదకద్రవ్యాల వ్యాప్తిని నివారించడంలో దోహదపడతారన్నారు. అనంతరం వక్తలతో జర్నలిస్టులు మాట్లాడారు. కార్యాచరణ సమస్యలు, పునరావాస సేవల లభ్యత, మాదకద్రవ్యాల సంబంధిత కథనాల రిపోర్టింగ్ వంటి విషయాలపై వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పీఐబీ- హైదరాబాద్ మీడియా- కమ్యూనికేషన్ అధికారి వర్గంటి గాయత్రి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 60 మంది మీడియా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన నవ్య తరుణ్‌కు రూ.లక్ష ఆర్థిక సహాయం

గజ్వేల్:25 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న నవ్య తరుణ్‌కు గజ్వేల్ ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో రూ.1 లక్ష ఆర్థిక సహాయం




అందించారు. గజ్వేల్‌కు చెందిన దివ్య మెడికల్ హాల్ నిర్వాహకులు జి.భూపతిరావు కుమారుడు నవ్య తరుణ్ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. న్యూరో సర్జన్ పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న ఆయన ప్రస్తుతం బెడ్‌రెస్ట్‌లో ఉన్నారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు తమ వంతు సహాయంగా సమకూర్చిన రూ.1 లక్షను నవ్య తరుణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,గజ్వేల్ ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.దేవదాసు,ప్రధాన కార్యదర్శి ఎస్.యాదగిరి,కోశాధికారి జె.రాజగౌడ్‌తో పాటు సాయిరాం, సంతోష్,బారు అరవింద్,రుక్మయ్య, వేణుగోపాల్,కృష్ణ,శ్రీనివాస్,మహేష్, బాలకృష్ణ రెడ్డి,బాలు,అశోక్ తదితర కెమిస్టులు పాల్గొన్నారు. ప్రమాద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన అసోసియేషన్ సభ్యులను పలువురు అభినందించారు.

## జర్నలిస్ట్ సంఘం నేత విరాహత్ అలీని పరామర్శించిన ఎడిటర్ నరేందర్

గజ్వేల్: 25 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

మాతృ వియోగానికి గురైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీని, గత ఆరు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు, ఆయా రాజకీయ పార్టీల ప్రముఖులు, అధికారులు, ప్రజా సంఘాల బాధ్యులు, కార్మిక సంఘాలు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో గజ్వేల్ తరలివచ్చి పరామర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం నాడు విజన్ ఆంధ్ర తెలుగు దిన పత్రిక ఎడిటర్ నరేందర్, సిద్ధిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి దేవులపల్లి ఎల్లయ్య, గజ్వేల్ విజన్ ఆంధ్ర పత్రిక విలేకరి శ్రీకాంత్ చారి, తదితరులు విరాహత్ అలీని పరామర్శించి ఓదార్చారు.



## వెంచర్ రోడ్డు వివాదంపై మేనేజర్ కిరణ్ రెడ్డి క్లారిటీ

- మాస్టర్ ప్లాన్ ప్రకారమే 100 ఫీట్ల రోడ్డు
-కోర్టు అనుమతితోనే రోడ్డు పనులు
- రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు



**మహేశ్వరం, ఆగస్టు 25, (ప్రజా కలం)**

మాస్టర్ ప్లాన్ లో ఉన్న 100 ఫీట్ల రోడ్డును తాము చదును చేస్తున్నామని మేనేజర్ కిరణ్ రెడ్డి తెలిపారు. మీడియాతో మేనేజర్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ లో ఉన్న




100 ఫీట్ల రోడ్డును చదును చేస్తుండగా ఎదురుగా పెద్ద గుట్ట అడ్డుగా వచ్చిందన్నారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఇప్పటికే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 289 సర్వే నంబర్లు గల భూమి నుండి రోడ్డు ఏర్పాటు చేసుకునేందుకు తాము కోర్టును ఆశ్రయించామని తెలిపారు. కోర్టు అనుమతుల మేరకే తాము రోడ్డు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో రైతులను గాని, భూ యజమానులను గాని తాము ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని పేర్కొన్నారు. అయితే వక్ఫ్ బోర్డు భూమియైన సర్వే నెం. 471 వద్ద మాత్రం కొద్దిగా వివాదం చెలరేగిందని ఆయన తెలిపారు. అక్కడ కొందరు అక్రమంగా కబ్జా చేసి కంచె ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోర్టు ఆర్డర్ ప్రకారం తూర్పు వైపు నుండి రోడ్డు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. తమ వెంచర్ అన్ని అనుమతులతో, నిబంధనల ప్రకారమే ముందుకు వెళుతోందని, అనవసరపు ఆరోపణలను నమ్మవద్దని కిరణ్ రెడ్డి కోరారు.

## ఆధారాలు లేని ఆరోపణలను ఖండించిన రైతు నిమ్మ రవీందర్ రెడ్డి

**కోర్టు ఉత్తర్వుల ప్రకారం రోడ్డు చదును చేస్తున్న రాజధాని డెవలపర్స్**

**46 ఏళ్లుగా మా ఆధీనంలోనే- సర్వే నంబర్లకు సంబంధమే లేదు- ఫారెస్ట్ శాఖ నుండి ఓ ఆర్ సి**

**మహేశ్వరం, ఆగస్టు 25,(ప్రజా కలం)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కొంగరకుర్ద పరిధిలో రాజధాని డెవలపర్స్ ఆధ్వర్యంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న వెంచర్ విషయంలో కొంత మంది కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని భూ యజమాని నిమ్మ రవీందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంగర, రావిరాల గ్రామానికి చెందిన కొంతమంది రైతులు తమ భూమిని కబ్జా చేసి నకిలీ పత్రాలు సృష్టించి వెంచర్ చేస్తున్నారని ఆరోపిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం సదరు వెంచర్ డెవలపర్లు, భూ యజమానులు విలేకరుల సమావేశం నిర్వహించి వాస్తవాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నిమ్మ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇవి పూర్తిగా నిరాధారమైన, తప్పుడు ఆరోపణలని కొట్టిపారేశారు. తాము 9 మంది అన్నదమ్ములమని, అందరిలో తాను ఇదే ఊరిలో పెట్రోల్ బంక్ నిర్వహిస్తుండటం వల్ల అందరికీ తెలిసిన వ్యక్తిని అయ్యానని,



అది ఓర్వలేకనే తనపై వ్యక్తిగత ఆరోపణలు, దూషణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**46 ఏళ్లుగా మా ఆధీనంలోనే...**

ఈ భూమి తాత ముత్తాతల నుండి సంక్రమించిన వంశపారంపర్య ఆస్తి అని, గత 46 ఏండ్లుగా తామే వ్యవసాయం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తమ వంశపారంపర్యంగా వచ్చే ఆస్తిని తామే కబ్జా చేశామని ఆరోపించడం చాలా దారుణమని అన్నారు.

సర్వే నంబర్లకు సంబంధమే లేదు:

తాము వెంచర్ నిర్వహిస్తున్న 9 ఎకరాల స్థలం సర్వే నంబర్లు 291, 292, 295 కాగా, కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వ్యక్తులు పేర్కొన్న సర్వే నంబర్లకు తమ సర్వే నంబర్లకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.

రెవెన్యూ ఆర్ డి ఓ అధికారి ఆధ్వర్యంలో సర్వే సజావుగా సాగిందని, చుట్టుపక్కల రైతులందరికీ రెవెన్యూ అధికారులు ముందుగానే నోటీసులు ఇచ్చి సర్వే చేయడం జరిగిందన్నారు. అసలు ఫిర్యాదు చేసిన సత్యనారాయణ అనే వ్యక్తికి చెందిన సర్వే నెంబర్ గల భూమి తమ పక్కన కూడా లేదని, అలాంటప్పుడు ప్రభుత్వ అధికారులు ఆయనకు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

**ఫారెస్ట్ శాఖ నుండి ఓ ఆర్ సి**

తమ భూమికి అటవీ శాఖ భూమి అనుకుని ఉండటంతో తాము నిబంధనల ప్రకారం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి ూ=జ కూడా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అన్ని అనుమతులతోనే వెంచర్




చేస్తున్నామని చెప్పారు.

తమపై నిరాధార ఆరోపణలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునేలా కోర్టులో, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఏదో ఒక విధంగా తమను భయపెట్టాలని ఎమ్మెల్యేలు, పెద్ద పెద్ద నాయకుల పేర్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

**రాజధాని డెవలపర్స్ స్పష్టీకరణ:**

అదేవిధంగా రాజధాని డెవలపర్స్ మాట్లాడుతూ తాము కోర్టు ఉత్తర్వుల ప్రకారమే రోడ్డు చదును చేసే పనులు చేపడుతున్నామని, ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని స్పష్టం చేశారు.

## 11వ వార్డులో ఘనంగా వనమహోత్సవం

**మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: కౌన్సిలర్ భవాని కర్ణాకర్**

గజ్వేల్:25 ఆగస్టు 2026( ప్రజా కలం)

ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గజ్వేల్-- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 11వ వార్డు కౌన్సిలర్ కొలిచెలిమి భవాని కర్ణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై అటవీ శాఖ అధికారి వినాయక్‌తో కలిసి వార్డు ప్రజలతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు పెద్దఎత్తున మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ప్రజలకు సూచించారు. కౌన్సిలర్ భవాని కర్ణాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు వనమహోత్సవ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించి,వాటి పెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలకు సూచించారు. మొక్కల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలిచెలిమి స్వామి,మాజీ వార్డు సభ్యుడు కనకరాజు,అటవీ శాఖ సిబ్బంది పవన్ కుమార్,శేఖర్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల ఫీజు బకాయిలపై బీజేపీ దీక్షకు కిసాన్ మోర్చా సంఘీభావం



గజ్వేల్:25 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

విద్యార్థుల ఫీజు బకాయిల సమస్య పరిష్కారం కోసం భాగ్యనగర్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు సిద్దిపేట జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు సంఘీభావం తెలిపారు. సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు వల్లపు రజనీకర్ రెడ్డి ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా నాయకులు దీక్షా శిబిరానికి తరలివెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వల్లపు రజనీకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు బకాయిల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తూ,వారికి న్యాయం జరిగే వరకు బీజేపీ ప్రజా పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఉప్పల మధుసూదన్,సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, సమ్మయ్య,జిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండ,పాలకొల్లు వెంకట్రాంరెడ్డి,కొన్నె రాజశేఖర్,హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 22-ఏ బాధితుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

## - సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.. తప్పు చేసిన వారిని శిక్షించాలి: హరీశ్‌రావు
## - బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 (ప్రజాకలం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని భూములను ఎలాంటి కారణం లేకుండా 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని మాజీ మంత్రి, భారాస శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అర్హులైన భూ యజమానుల భూములను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఎం.జే. గార్డెన్స్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధ్యక్షతన 22-ఏ బాధితుల సమస్యలపై నిర్వహించిన సమావేశానికి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 22-ఏ సమస్య కేవలం రిజిస్ట్రేషన్‌కు సంబంధించినది కాదని, వేలాది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని అన్నారు. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేసి, చట్టబద్ధమైన పత్రాలు, పట్టాలు కలిగి ఉండి, ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్న వారి భూములను ఒక్కసారిగా 22-ఏ జాబితాలో చేర్చడం అన్యాయమన్నారు. దీనివల్ల భూములను విక్రయించలేక, రిజిస్ట్రేషన్ చేయించుకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**కుటుంబాల భవిష్యత్తుకు తాళం**

22-ఏ అనేది కేవలం ఒక నంబర్ కాదని, కుటుంబ భవిష్యత్తుకు పడే తాళం వంటిదని హరీశ్‌రావు అన్నారు. భూమిని విక్రయించి పిల్లల చదువులు, కుమార్తెల వివాహాలు, వ్యాపారం, వైద్య ఖర్చులు, ఇళ్ల నిర్మాణం వంటి అవసరాలు తీర్చుకోవాలనుకునే కుటుంబాలకు నిషేధిత జాబితా తీవ్ర అడ్డంకిగా మారిందన్నారు. "ప్రజల భూములను నిషేధిస్తే.. ప్రజలు నిన్ను నిషేధిస్తారు'' అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి**

22-ఏ అంశంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తప్పులకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. 2023 డిసెంబరు నుంచి 22-ఏ జాబితాలో చేర్చిన, తొలగించిన సర్వే నంబర్లకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని అన్నారు. సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఈ వ్యవహారంలో తప్పు లేదని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో.. ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. "మీ తప్పు లేకపోతే పొంగులేటిని బర్తరఫ్ చేయండి" అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.

**సెప్టెంబరు 7న అసెంబ్లీ ముట్టడి**

22-ఏ బాధితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. సెప్టెంబరు 7లోగా లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రకటించారు. అసెంబ్లీలో భారాస ఎమ్మెల్యేలు పోరాడుతారని, బయట పార్టీ శ్రేణులు ప్రజల తరఫున ఉద్యమిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో భారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వ్యవహారానికి బాధ్యులను గుర్తించి శిక్షిస్తామని స్పష్టం చేశారు.

**బాధితులకు అండగా ఉంటాం**

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. 22-ఏ నిషేధిత జాబితా కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూ యజమానులకు భారాస అండగా ఉంటుందని తెలిపారు.

ప్రజల భూముల హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకలు

**మల్కాజిగిరి, ఆగస్టు25(ప్రజా కలం ప్రతినిధి)**

ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సుదర్శన హోమం, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, వసంతోత్సవం, మహాకుంభ సంప్రోక్షణ, పుష్పయాగం, ధ్వజావరోహణం, డోలోత్సవం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన సుదర్శన హోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమాల్లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను ,స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం చక్రస్నానం, వసంతోత్సవం, మహాకుంభ సంప్రోక్షణ, పుష్పయాగం, ధ్వజావరోహణం, డోలోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబాయి వెంకటరమణాచార్యులు మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులపై స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమాల్లో ఆలయ అధికారులు ఏ బి రవీందర్ రెడ్డి,అర్చకులు తులసి వెంకటరమణచార్యులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కందుకూర్‌లో వ్యాపారస్థులకు సైబర్ నేరాలు సీసీ కెమెరాలపై అవగాహన

### కందుకూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ హెచ్. వెంకటేశ్వర్లు

మహేశ్వరం, ఆగస్టు 25 (ప్రజా కలం):

కందుకూర్ ఎక్స్ రోడ్డులోని కిరాణా షాపు యజమానులు, ఇతర వ్యాపారస్థులకు సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు కందుకూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కందుకూర్ ఎక్స్ రోడ్డు సమీపంలోని టంకరి రామిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కందుకూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ హెచ్. వెంకటేశ్వర్లులి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నకిలీ వీడియో కాల్స్, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాలు, ఆన్‌లైన్ లోన్ మోసాలపై



అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దు.వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పవద్దు.

సీసీ కెమెరాలపై సూచనలు:

దుకాణాల్లో భద్రత కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాల బయట కూడా రహదారులను స్పష్టంగా కవర్ చేసేలా కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాల నియంత్రణకు, నేరస్తులను గుర్తించేందుకు పోలీసులకు సహకారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు పరమేశ్, మహేందర్, కందుకూర్ గ్రామ సర్పంచ్ సరికొండ పాండు, వార్డు మెంబర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


**బ్యాగ్ మరియు ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది - ప్రకటన**

పోగొట్టుకున్న బ్యాగ్ దొరికినవారు దయచేసి సమాచారం ఇవ్వగలరు

తేదీ: **22-08-2026** న సుచిత్ర నుండి మైసమ్మగూడకు వెళ్లే మార్గంలో నా బ్యాగ్ పోగొట్టుకోవడం జరిగింది. ఆ బ్యాగ్‌లో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ (Passport No. F7745978) తో పాటు ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్లు ఉన్నాయి.

బ్యాగ్ దొరికినవారు లేదా దాని గురించి సమాచారం తెలిసినవారు దయచేసి క్రింది ఫోన్ నంబర్‌కు సమాచారం ఇవ్వగలరు. సమాచారం అందించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుంది.

**పేరు: KVN SREEDHAR, ఫోన్: 8019274084**

చిరునామా: **Kompally, Hyderabad, Telangana**

దయచేసి మానవతా దృక్పథంతో సహకరించగలరు.


# దొంగ ఓట్లతోనే సబితా రెడ్డి గెలుపు

**- కె ఎల్ ఆర్ సంచలన ఆరోపణ**
**- మహేశ్వరం నియోజకవర్గంలో సర్ ఫేస్ -2 బి ఎల్ ఏ ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న**
**- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**
**-ముఖ్య అతిథులుగా కాల్వ సుజాత, తీగల అనితా రెడ్డి, చేవెళ్ల ఇంచార్జ్ జగదీష్ హాజరు**




**మహేశ్వరం, ఆగస్టు 25,(ప్రజా కలం)**

దొంగ ఓట్లతోనే సబితా రెడ్డి గెలుపొందారని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఉండి పదవులు అనుభవించి, వెన్నుపోటు పొడిచి బి ఆర్ ఎస్ లోకి వెళ్లిన సబితా రెడ్డి 75 వేల నుంచి 80 వేల దొంగ ఓట్లు నమోదు చేయించి గెలిచారని ఆరోపణ చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణం కూడా ఈ దొంగ ఓట్లేనని విమర్శించారు.

సర్ రావడం మంచి పరిణామం జరిగిందని మహేశ్వరం నియోజకవర్గంలో 5,74,637 ఓటర్లకు గాను డ్రాఫ్ట్ రోల్ లో 3,39,306 మందినే ఉంచి, 2,35,331 ఓట్లను తొలగించారని అన్నారు.తొలగించిన వాటిలో అర్హులైన నిజమైన ఓటర్లు ఉంటే మళ్లీ ఫామ్ -6 ద్వారా ఎన్రోల్మెంట్ చేయాలని బి ఎల్ ఓ లకు సూచన చేశారు. సర్ పై ఎలాంటి అనుమానం ఉన్నా ప్రజలు కాల్ చేసేందుకు త్వరలోనే ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి నంబర్ ఇస్తామని కె ఎల్ ఆర్ అన్నారు.మన లక్ష్యం ఒక్కటే – అర్హత ఉన్న ప్రతి ఓటరుకు సరైన వివరాలతో ఓటు హక్కు కల్పించడం డ్రాఫ్ట్ రోల్ పరిశీలన ప్రతి బూత్ లో ఎవరి పేరు ఉంది, ఎవరిది లేదు, తప్పులు, డూప్లికేట్ ఓట్లు గుర్తించాలి, ఫామ్ -6 కొత్త ఓటరు నమోదు, 18 ఏళ్లు నిండిన యువత నమోదు. ఫామ్ -7: చనిపోయిన వారు, శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్ల తొలగింపు.ఫామ్ – 8,పేరు, అడ్రస్ లో తప్పుల సవరణ చేయాలని ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించాలి, బి ఎల్ ఓ లతో సమన్వయంతో పనిచేయాలి, సీఈఓ, ఈ సి ఐ మార్గదర్శకాల ప్రకారమే ప్రజలకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

**కాల్వ సుజాత (ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్)**

ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది, బి ఎల్ ఏ ల బాధ్యత చాలా కీలకం అని జగదీష్ (చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్) ఇది రాజకీయ కార్యక్రమం కాదు, ప్రజాస్వామ్య హక్కులను కాపాడే బాధ్యత. ఇంటింటికీ వెళ్లి వాస్తవ పరిస్థితి తెలుసుకోవాలని అన్నారు.

## శ్రావణమాసం రెండవ మంగళవారం కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, ఆగస్టు 25,(ప్రజా కలం ప్రతినిధి): శ్రావణ మాసం రెండవ మంగళవారం సందర్భంగా మల్కాజిగిరిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని రకరకాల పండ్లతో తో సుందరంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని కుంకుమార్చనతో పాటు లలిత సహస్రనామ పారాయణం చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కుమారుడు మైనంపల్లి శివాంక్ రావు నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి



రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ సుబ్బయ్య, జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణి,మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ విజయ్,ఎస్సై గణేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## రుతుక్రమంపై అవగాహన పెంపొందించుకోవాలి

మల్కాజిగిరి ఆగస్టు25,(ప్రజా కలం ప్రతినిధి) : రుతుక్రమంపై విద్యార్థినులు అపోహలు వీడి, ఆరోగ్యం--పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ప్రిన్సిపల్






ఆచార్య బండి రాజు సూచించారు. మంగళవారం కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, అంజనీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రుతుక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా బండి రాజు మాట్లాడుతూ రుతుక్రమం మహిళల సహజ శారీరక ప్రక్రియ అని, దీనిపై బహిరంగంగా చర్చించేందుకు విద్యార్థినులు సంకోచించాల్సిన అవసరం లేదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థినులు ఆరోగ్యంపై అవగాహనతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అంజనీ ఫౌండేషన్ చీఫ్ కో-ఆర్డినేటర్ భవాని కొమరశెట్టి వక్తగా పాల్గొని రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, అపోహల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రుతుక్రమ కప్పుల వినియోగం, ప్రయోజనాలు, పరిశుభ్రత పాటించే విధానాలను వివరించారు.వీటి వినియోగం పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని తెలిపారు.

'కప్ ఆఫ్ కాన్ఫిడెన్స్--ఫ్లో ఫార్వర్డ్: ఫ్రమ్ సైలెన్స్ టు స్ట్రెంగ్త్' అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులు,మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థినులు అడిగిన పలు సందేహాలకు నిర్వాహకులు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమాన్ని కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డా. స్వాతి నిర్వహించారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# మహేశ్వరం నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ భారీ ధర్నా

## హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి. యూత్ కాంగ్రెస్ డిమాండ్

## మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్

మహేశ్వరం, ఆగస్టు 25 (ప్రజా కలం):

ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని మహేశ్వరం



నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్ అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సయ్యద్ ఖలీద్ అహ్మద్, కో-ఇన్‌ఛార్జ్ కె.ఆర్ భవ్య జిల్లా ఇన్‌ఛార్జ్ సంతోష్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ ధర్నా జరిగింది.రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శులు ఏనుగు జంగారెడ్డి,షాద్ నగర్ వైస్ చైర్మన్ అందె మోహన్,జిల్లా ఇన్‌ఛార్జ్ సంతోష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు దాయ సాగర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోలమనేని రామకృష్ణ గారు, పృథ్వీ గౌడ్, కస్తూరి పవన్ ముదిరాజ్, దయాగౌడ్, గోపాలకృష్ణ, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ గౌడ్, శివ, మహిపాల్ యాదవ్, జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు, అసెంబ్లీ కార్యవర్గ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మండల, డివిజన్ కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 22ఏపై గులాబీ గర్జన!..

## - 29న అమీన్‌పూర్‌లో భారీ నిరసన..

## - హరీష్ రావు రాక.. 15 వేల మందితో పోరుబాట..

పటాన్‌చెరు, ఆగస్టు 25 (ప్రజా కలం) ప్రతినిధి

22ఏ నిషేధిత జాబితాలో భూములు,స్థలాలు చేరడంతో విక్రయాలు,రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న బాధితుల కోసం



బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. అర్హత ఉన్న భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి న్యాయం చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 29న అమీన్‌పూర్‌లో భారీ నిరసన సభ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.మంగళవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ,పేద, మధ్యతరగతి ప్రజలు కష్టపడి కొనుగోలు చేసిన భూములు 22ఏ జాబితాలో చేరడంతో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ సభకు సుమారు 15 వేల మంది తరలిరానున్నట్లు తెలిపారు.బాధితులు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో బీఆర్ఎస్ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# అసిస్టెంట్ కుక్, వెట్ స్వీపర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 25.

రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ (2), వెట్ స్వీపర్ (1) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ ఎస్.రాజగోపాల్ రెడ్డి తెలిపారు.ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. పోస్టులకు స్థానిక మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, కనీసం 7వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు.



ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో కేజీబీవీ పాఠశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూ, డెమో నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు కేజీబీవీ పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఎంఈఓ సూచించారు.

# బ్యాంకర్లు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను వంద శాతం సాధించాలి

## -అదనపు కలెక్టర్ పాండు.




సంగారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 25( ప్రజా కలం ): జిల్లాలో వివిధ రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను వంద శాతం సాధించేలా బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ 2026 మాసాంతానికి పంట రుణాలు, వ్యవసాయ మరియు ప్రాధాన్యతా రంగాలకు సంబంధించి బ్యాంకుల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు. పంట రుణాల పంపిణీలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు అన్ని బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. కొన్ని బ్యాంకులు లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు అందిస్తున్నప్పటికీ, మరికొన్ని బ్యాంకులు ఆశించిన స్థాయిలో ప్రగతి సాధించడం లేదని పేర్కొన్నారు. బ్యాంకుల పనితీరును క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, తదుపరి సమావేశం నాటికి వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధికి చేయూత అందించాలని తెలిపారు. రుణాలు పొందిన లబ్ధిదారులు యూనిట్లను ఏర్పాటు చేశారా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలని, సబ్సిడీ రుణాల మంజూరులో ఎలాంటి జాప్యం చేయవద్దని బ్యాంకర్లకు సూచించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో వీధి వ్యాపారులకు రుణాలు అందించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా బ్యాంకులకు అందిన రుణ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హత ఉన్న దరఖాస్తులను వెంటనే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందేలా చూడాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం సుధీర్ కుమార్ మాట్లాడుతూ, జూన్ 2026 మాసాంతానికి జిల్లాలో క్రెడిట్-డిపాజిట్ (సీడీ) రేషియో 196.40 శాతంగా నమోదైందని తెలిపారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, పరిశ్రమల శాఖ జీఎం తుల్జా నాయక్, ఆర్.బి.ఐ రీజినల్ మేనేజర్, మెప్మా అధికారులు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# రావిరాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

## రావిరాల గ్రామ అధ్యక్షులు ఆలేటి వెంకటేష్ మాదిగ

మహేశ్వరం, ఆగస్టు 25,(ప్రజా కలం)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, రంగారెడ్డి జిల్లాలో ప్రతి మండలంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి మండల కమిటీల పునర్నిర్మాణం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో నూతన దండోరా గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, మాజీ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ గారు హాజరై నూతన కమిటీని ప్రకటించారు.

రావిరాల గ్రామ నూతన కమిటీ వివరాలు:

గ్రామ అధ్యక్షులు ఆలేటి వెంకటేష్ మాదిగ,అధికార ప్రతినిధి జోగు శివరాజ్ మాదిగ,ప్రధాన కార్యదర్శి జోగు సుమన్ మాదిగ,ప్రధాన కార్యదర్శి - బైండ్ల స్వామి మాదిగ, ఉపాధ్యక్షులు రెడ్డిగళ్ళ దేవేందర్ మాదిగ, ఆలేటి రమేష్ మాదిగ, ఎర్రోళ్ల శ్రీధర్ మాదిగ కోశాధికారి కొటగళ్ల విజయ్,కార్యదర్శులు నేదునూరి రఘు, రావుగళ్ళ శ్రీధర్ మాదిగ, కొంగరి వెంకటేష్ యస్ పొట్టోళ్ల సుధాకర్, సహాయ కార్యదర్శులు ఆలేటి కార్తీక్, బుస్సగారి మహేందర్ మంకాల సురేందర్, కిన్నరి ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు కూటగళ్ల ప్రవీణ్ ఎన్నుకున్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాదిగ కుల పెద్దలు పొట్టోల్ల నరసింహ, కోటగళ్ల బాలరాజ్, కోటగళ్ల సుధాకర్, కిన్నరి రాజు, డప్పు యాదయ్య, రావుగళ్ళ దయానంద్, ఆలేటి శ్రీను, రావుగళ్ళ జంగయ్య, ఆలేటి జగన్, కిన్నరి ధనరాజ్, ఆకంపల్లి యాదయ్య, రావుగళ్ళ అమరేందర్, బాట శ్రీను, బాట ఆనంద్, రావుగళ్ళ నరసింహ మాదిగ తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి మందకృష్ణ మాదిగ ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# భూ యజమానుల సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో నలుగురు అరెస్ట్

## నిందితులను అదుపులో తీసుకొని విచారిస్తున్న కందుకూరు పోలీసులు



మహేశ్వరం, ఆగస్టు 25,(ప్రజా కలం).

భూ యజమానుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ డెవలప్మెంట్ పత్రాలు సృష్టించిన కేసులో కందుకూరు పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్రాల తయారీ, సంతకాల ఫోర్జరీపై కేసు నమోదైంది. కందుకూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 151, 152, 153, 165, 166 లలో ఉన్న సుమారు 31 ఎకరాల 36 గుంటల భూమికి సంబంధించి ఈ మోసం జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం, కొంతమంది భూ యజమానులు అంగీకరించనప్పటికీ, నిందితులు వారి అనుమతి లేకుండా వారి సంతకాలను ఫోర్జరీ చేసి "డెవలప్మెంట్ అగ్రిమెంట్ కమ్ ఇర్రెవకేబుల్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ" పేరుతో నకిలీ పత్రాన్ని సృష్టించారు. భూ యజమానులు భూమి అభివృద్ధికి అంగీకరించినట్లుగా చూపించి, ఆ భూములను లేఅవుట్ గా మార్చి అక్రమ లాభం పొందాలని నిందితులు పథకం వేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు 24.08.2026న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

అరెస్ట్ అయిన వారు:

- ఏ1 - పోలిశెట్టి మల్లికార్జున
- ఏ2 - మర్రిపల్లి శ్రీనివాస్
- ఏ3 - వాడల రాజేంద్రనాథ్
- ఏ4 - ఆదిక మంజునాథ్ రెడ్డి

వారి నుండి నేరానికి సంబంధించిన 18 పేజీల ఒరిజినల్ డెవలప్మెంట్ అగ్రిమెంట్ కమ్ జీపీఏ పత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని, దర్యాప్తు ముమ్మరంగా జరుగుతోందని కందుకూరు పోలీసులు తెలిపారు.

# సంగారెడ్డి పట్టణం లో ఘనంగా వనమహోత్సవం.

## వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 25( ప్రజా కలం):

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా అందరూ శ్రమించాలని డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా



మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డులో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఖాళీ స్థలాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, సకాలంలో వర్షాలు కురవడానికి చెట్లే ప్రధాన ఆధారం అన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చే బాధ్యతను కూడా స్థానిక ప్రజలు, యువత తీసుకోవాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు . ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు లేదా శుభకార్యాల సందర్భాల్లో కనీసం ఒక్క మొక్కనైనా నాటి పర్యావరణ ప్రేమికులుగా మారాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ ,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్,కౌన్సిలర్ లు శ్రీకాంత్ గౌడ్, వంశీ, సంగీత మహేష్, రమేష్,అశ్విన్ , కాంగ్రెస్ నాయకులు శివుడు,గడ్డం రాజు, ప్రవీణ్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మంగోల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గజ్వేల్ నియోజకవర్గం:25 ఆగస్టు 2026(ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్‌పల్లి మండలం మంగోల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కందూరి అయిలయ్య, సర్పంచ్ కరుణాకర్,ఉపసర్పంచ్ రవి, పీఏసీఎస్ డైరెక్టర్ నరసింహచారి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు గౌడ్ కలిసి



లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కందూరి అయిలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.గతంలో పేద కుటుంబాలు వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. దేశంలో పేదలకు జీవనోపాధి కరువైన సమయంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి వారికి ఉపాధి కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.పేదలు,రైతులు, కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఎన్నో ఉన్నాయని,అందుకే గతంలోనూ, ఇప్పుడూ ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక స్థానం ఉందని అయిలయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో లాగిశెట్టి మహేందర్,శ్రీజాద్దీన్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో మెగా ప్లాంటేషన్

గజ్వేల్ నియోజకవర్గం:25 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

వనమహోత్సవంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలంలోని మేదినీపూర్, కొనాయిపల్లి,మంగోల్,రామచంద్రాపూర్ గ్రామాల్లో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ స్వరూప రాణి,ఎంపీడీవో జాఫర్ హలీ, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచులు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక



శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.నాటిన మొక్కలను నిర్లక్ష్యం చేయకుండా వాటి పెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు వనమహోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని మొక్కలు నాటారు.